# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక


తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి

శనివారం 15 ఫిబ్రవరి, 2025

సంపుటి : 04 / సంచిక : 14/ పేజీలు : 8 / వెల : రూ.5/-

విద్యార్థులకు ఎగిరి గంతేసే వార్త..



## వల్లభనేని వంశీపై కేసు..

# పకడ్బందీగా డీల్ చేస్తున్నాం

- ఈ కేసులో మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేస్తాం
- కేసుకు సంబంధించిన పూర్తి ఆధారాలు మా వద్ద ఉన్నాయి
- నేరం ఎలా జరిగిందనే దాని విషయంలో సాంకేతిక అంశాలపైనా దృష్టిపెట్టాం : విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు

**విజయవాడ:** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసు కస్టడీకి తీసుకుంటామని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. దీని కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. "ఈ కేసులో మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేస్తాం. కేసుకు సంబంధించిన పూర్తి ఆధారాలు మా వద్ద ఉన్నాయి. నేరం ఎలా జరిగిందనే దాని విషయంలో సాంకేతిక అంశాలపైనా దృష్టిపెట్టాం. టెక్నాలజీ నుంచి ఎవరూ తప్పించు కోలేరు. కేసును పకడ్బందీగా

## యంగ్ ఇండియా స్కూళ్లకు స్థలాలపై..

2

# వారంలో నివేదిక ఇవ్వాలి

- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం కోసం త్వరగా స్థలాలు గుర్తించాలి
- ప్రతి నియోజకవర్గంలో స్కూళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం
- స్కూళ్లకు స్థలాల సేకరణపై ఆరా తీశారు..గడువులోగా పనులు పూర్తయ్యేలా చూడాలి
- స్థలాలు కేటాయిస్తే అనుమతుల పనులు వేగవంతం చేయాలి
- స్కూళ్లకు స్థలాలు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలి
- అనువుగా లేని చోట ప్రత్యామ్నాయ స్థలం సేకరించాలి
- కలెక్టర్లు వీలైనంత త్వరగా స్థలాలు గుర్తించాలి. దీనిపై వారంలోగా నివేదిక ఇవ్వాలి
- వర్సిటీ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది : సీఎం రేవంత్‌రెడ్డి



# 'దారుణం'..!!

## అన్నమయ్య జిల్లాలో యువతిపై యాసిడ్ దాడి

- ఓ యువకుడు యువతి తలపై కత్తితో గాయపరిచి ముఖంపై యాసిడ్ పోశాడు
- గాయాలపాలైన బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలింపు
- గణేశ్ అనే యువకుడు ఆమెను ప్రేమ పేరుతో తరచూ వేధింపులకు గురిచేసేవాడు
- యువతికి ఈనెల 7న బంధువుల అబ్బాయితో నిశ్చితార్థం జరిగింది
- యాసిడ్ దాడి వల్ల బాధితురాలి ముఖంపై గాయాలయ్యాయి..
- యాసిడ్ దాడి ఘటనపై రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- బాధిత కుటుంబసభ్యులతోనూ మంత్రి ఫోన్‌లో మాట్లాడారు
- మెరుగైన వైద్యం కోసం అవసరమైతే బెంగళూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలి
- యవతిపై యాసిడ్ దాడి తనను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం
- యువతికి మెరుగైన వైద్య సాయం అందించి అండగా నిలుస్తామని హామీ
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టాలి

**మదనపల్లె :** అన్నమయ్య జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. గుర్రంకొండ మండలం ప్యారంపల్లెలో యువతిపై యాసిడ్ దాడి జరిగింది. ఓ యువకుడు యువతి తలపై కత్తితో గాయపరిచి ముఖంపై యాసిడ్ పోశాడు. గాయాలపాలైన బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ప్యారంపల్లెకు చెందిన యువతి డిగ్రీ వరకు చదువుకుని మదనపల్లెలోని ఓ బ్యూటీ పార్లర్‌లో పని చేస్తోంది. పట్టణంలోని అమ్మచెరువు మెట్టకు చెందిన గణేశ్ అనే యువకుడు ఆమెను ప్రేమ పేరుతో తరచూ వేధింపులకు గురిచేసేవాడు. యువతికి ఈనెల 7న బంధువుల అబ్బాయితో నిశ్చితార్థం జరిగింది. ఏప్రిల్ 29న ఆమె పెళ్లి జరగనున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న గణేశ్.. శుక్రవారం ఉదయం 6 గంటలకు గ్రామానికి చేరుకున్నాడు. యువతి తల్లిదండ్రులు పొలానికి వెళ్లిన సమయంలో ఆమె వద్దకు వెళ్లి ముఖంపై యాసిడ్ పోసి కత్తితో దాడి చేశాడు. యువతి కేకలు వేయడంతో చుట్టుపక్కలవాళ్లు వచ్చారు. అప్పటికే నిందితుడు పరారయ్యాడు. కుటుంబసభ్యులు యువతిని 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యాసిడ్ దాడి వల్ల బాధితురాలి ముఖంపై గాయాలయ్యాయి. నిందితుడు కూడా యాసిడ్ తాగినట్లు.. వేరే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



యాసిడ్ దాడి ఘటనపై రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతోనూ మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైతే బెంగళూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. నిందితుడిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదని పోలీసులను ఆదేశించారు. మంత్రి లోకేశ్ సైతం ఘటనపై స్పందించారు. యవతిపై యాసిడ్ దాడి తనను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతికి మెరుగైన వైద్య సాయం అందించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు.

## యువతిపై యాసిడ్ దాడి.. నిందితుడిపై కఠిన చర్యలకు..

# సీఎం చంద్రబాబు ఆదేశం

- బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలి
- బాధిత యువతి, ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది
- గాయాలపాలైన బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలింపు
- నిందితుడిని మదనపల్లెలోని అమ్మచెరువు మిట్టకు చెందినవాడిగా గుర్తించారు


**అమరావతి:** అన్నమయ్య జిల్లాలో యువతిపై యాసిడ్ దాడి ఘటనను సీఎం చంద్రబాబు ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత యువతి, ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. గుర్రంకొండ మండలం ప్యారంపల్లెలో గణేశ్ అనే యువకుడు ఓ యువతి తలపై కత్తితో గాయపరిచి ముఖంపై యాసిడ్ పోశాడు. గాయాలపాలైన బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏప్రిల్ 29న ఆమె పెళ్లి జరగనున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు




సమాచారం. నిందితుడిని మదనపల్లెలోని అమ్మచెరువు మిట్టకు చెందినవాడిగా గుర్తించారు.

## ఏపీలో భానుడి ప్రతాపం మొదలైంది..!!

ఎండలు అప్పుడే దంచికొడుతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. పొద్దున్న వేడి.. రాత్రి చలితో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ..2వ పేజీలో



## భారత్‌కు ఎఫ్-35 యుద్ధ

# విమానాలు

### మోదీతో భేటీ తర్వాత ట్రంప్ ప్రకటన

సరిహద్దుల్లో చైనాతో పొంచి ఉన్న ముప్పు భారత రక్షణరంగాన్ని మరింత బలోపేతం చేసేలా కీలక ప్రకటన



- న్యూఢిల్లీకి అధునాతన ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయించేందుకు
- అమెరికా సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి
- ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం
- అమెరికా-భారత్ కోసం అద్భుతమైన వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోతున్నాం
- సమీప భవిష్యత్తులోనే భారీ ఒప్పందాన్ని ప్రకటిస్తాం
- అమెరికాలో ఉత్పత్తి అయ్యే చమురు, గ్యాస్‌ను భారత్ మరింతగా కొనుగోలు చేస్తుంది
- ఈ ఏడాది నుంచి భారత్‌కు మిలిటరీ ఉత్పత్తుల విక్రయాలను పెంచుతాం
- ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్లను కూడా విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాం
- అమెరికాలో చమురు, గ్యాస్ వాణిజ్యంపైనా దృష్టిపెడతాం
- 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్ష్యం



సరిహద్దుల్లో చైనాతో ముప్పు పొంచిఉన్న వేళ.. భారత రక్షణరంగాన్ని మరింత బలోపేతం చేసేలా కీలక ప్రకటన వెలువడింది. న్యూఢిల్లీకి అధునాతన ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. ఆయనతో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య, దౌత్య సంబంధాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలపై దేశాధినేతలు చర్చించుకున్నారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. "అమెరికా-భారత్ కోసం అద్భుతమైన వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోతున్నాం. సమీప భవిష్యత్తులోనే భారీ ఒప్పందాన్ని ప్రకటిస్తాం. అమెరికాలో ఉత్పత్తి అయ్యే చమురు, గ్యాస్‌ను భారత్ మరింతగా ..2వ పేజీలో

భారత్‌కు మిలిటరీ ఉత్పత్తుల విక్రయాలను పెంచుతామని ట్రంప్ తెలిపారు. ఎఫ్-35 యుద్ధ విమానాలను కూడా విక్రయిస్తామన్నారు.


## అక్రమ వలసదారులను...

# వెనక్కి తీసుకొస్తాం..!!

## అమెరికాలో మోదీ కీలక వ్యాఖ్యలు

- చట్టవిరుద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకొస్తాం
- ఒక దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించిన వారికి అక్కడ నివసించే హక్కు ఉండదు
- ఈ విధానం ప్రపంచమంతటికీ వర్తిస్తుంది
- ఆ సమయంలో వాళ్ల చేతులకు సంకెళ్లు, కాళ్లకు గొలుసులు వేయడం వివాదాస్పదమైంది
- యువత, పేదరికంలో ఉన్నవారు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నారు
- ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది
- ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నాం
- డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మోదీ తొలిసారిగా ట్రంప్‌తో భేటీ

2



అక్రమ వలసదారులను చట్టబద్ధంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఆయన కీలక చర్చలు జరిపారు.

అమెరికా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కీలక చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అక్రమ వలసదారుల అంశంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టవిరుద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకొస్తామని ప్రకటించారు. ఒక దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించిన వారికి అక్కడ నివసించే హక్కు ఉండదని, ఈ విధానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 104 మంది భారతీయులను ఇటీవల అగ్రరాజ్యం తిప్పి పంపిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో వాళ్ల చేతులకు సంకెళ్లు, కాళ్లకు గొలుసులు వేయడం వివాదాస్పదమైంది. ఈ పరిణామాల వేళ ట్రంప్‌తో భేటీ అయిన మోదీ వలసదారుల అంశంపైనా చర్చించారు. "యువత, పేదరికంలో ఉన్నవారు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నారు. డబ్బు, ఉద్యోగాల ఆశజూపి కొంతమంది వీరిని మోసం చేస్తున్నారు. అలా వారు అక్రమ వలసదారులుగా మారుతున్నారు. వారికి తెలియకుండానే మానవ అక్రమరవాణా కూపంలోకి వెళ్తున్నారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి

సూర్య
శనివారం 15 ఫిబ్రవరి, 2025

### యంగ్ ఇండియా స్కూళ్లకు స్థలాలపై...

# వారంలో నివేదిక ఇవ్వాలి

**యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం కోసం త్వరగా స్థలాలు గుర్తించాలి**

**ప్రతి నియోజకవర్గంలో స్కూళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం..స్కూళ్లకు స్థలాల సేకరణపై ఆరా తీశారు..గడువులోగా పనులు పూర్తయ్యేలా చూడాలి**

**స్థలాలు కేటాయిస్తే అనుమతుల పనులు వేగవంతం చేయాలి....స్కూళ్లకు స్థలాలు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలి... అనువుగా లేని చోట ప్రత్యామ్నాయ స్థలం సేకరించాలి**

**కలెక్టర్లు వీలైనంత త్వరగా స్థలాలు గుర్తించాలి. దీనిపై వారంలోగా నివేదిక ఇవ్వాలి... వర్సిటీ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది : సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్:** యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం కోసం త్వరగా స్థలాలు గుర్తించాలని కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నియోజకవర్గంలో స్కూళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై సీఎం విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్కూళ్లకు స్థలాల సేకరణపై ఆరా తీశారు. గడువులోగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. “స్థలాలు కేటాయిస్తే అనుమతుల పనులు వేగవంతం చేయాలి. స్కూళ్లకు స్థలాలు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలి. అనువుగా లేని చోట ప్రత్యామ్నాయ స్థలం సేకరించాలి. కలెక్టర్లు వీలైనంత త్వరగా స్థలాలు గుర్తించాలి. దీనిపై వారంలోగా నివేదిక ఇవ్వాలి. 105 స్థానాల్లో రెండేళ్లలో పనులు పూర్తయ్యేలా చూడాలి. చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో సరైన వసతులు కల్పించాలి. వర్సిటీ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది” అని సీఎం తెలిపారు.

### అక్రమ వలసదారులను...

# వెనక్కి తీసుకొస్తాం

**(మొదటిపేజి తరువాయి)** సహకారం అందిస్తారని ఆశిస్తున్నాం” అని మోదీ వెల్లడించారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మోదీ ఆయనతో భేటీ కావడం ఇదే తొలిసారి. వాషింగ్టన్‌లోని వెస్ట్ వింగ్ లాబీకి చేరుకున్న భారత ప్రధానికి ట్రంప్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఇరు దేశాధినేతలు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈసందర్భంగా “మిమ్మల్ని చాలా మిస్సయ్యా’ అంటూ ట్రంప్‌తో మోదీ వ్యాఖ్యానించారు. ‘నాక్కూడా మిమ్మల్ని చూడటం ఆనందంగా ఉంది’ అని అమెరికా అధ్యక్షుడు బదులిచ్చారు. అమెరికా పర్యటనలో భాగంగా స్పేస్‌ఎక్స్ సీఈవో, అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్న మెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) అధినేత ఎలాన్ మస్క్‌తోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అంతరిక్షం, సాంకేతికత, నవకల్పనలు సహా పలు అంశాలపై వీరిద్దరు చర్చించారు.

### వల్లభనేని వంశీపై కేసు..

# పకడ్బందీగా డీల్ చేస్తున్నాం


**(మొదటిపేజి తరువాయి)** డీల్ చేస్తున్నాం” అని సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు గురువారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ వ్యవహారంలో వంశీతోపాటు మరికొందరిపై విజయవాడలోని పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో వంశీని అరెస్ట్ చేసి విజయవాడ తీసుకొచ్చారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో నగరంలోని జిల్లా జైలుకు తరలించారు.

# విద్యార్థులకు ఎగిరి గంతేసే వార్త..

**ఇకపై సర్టిఫికెట్లు పోయినా పర్లేదు.. ఈ ఒక్కటి ఉంటే చాలు**

**దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ ‘అపార్ ఐడీ’ అందించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది. వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని వర్సిటీలు, కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీ చేసింది.**

దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ ‘అపార్ ఐడీ’ అందించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది. వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని వర్సిటీలు,




కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థు లందరికీ వన్ నేషన్–వన్ స్టూడెంట్ పేరిట 12 అంకెల ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ.. అదే అపార్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది. అందులోభాగంగానే.. అపార్ ఐడీలను రూపొందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది అంబేద్కర్ యూనివర్సిటీ. ఇప్పటికే 75 శాతం అపార్ ఐడీలను క్రియేట్ చేసింది. ఈ విషయాన్ని రెండ్రోజుల క్రితం జాతీయ స్థాయిలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభినందించారు. 100 శాతం అపార్ ఐడీలు అతి త్వరలోనే పూర్తిచేసి రికార్డ్ క్రియేట్ చేయాలన్నారు.

### భారత్‌కు ఎఫ్-35

# యుద్ధ విమానాలు

**(మొదటిపేజి తరువాయి)** కొనుగోలు చేస్తుంది. ఈ ఏడాది నుంచి భారత్‌కు మిలిటరీ ఉత్పత్తుల విక్రయాలను పెంచుతాం. ఎఫ్–35 స్టెల్త్ ఫైటర్ జెట్లను కూడా విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాం” అని ట్రంప్ వెల్లడించారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. “ఇరు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం త్వరలోనే జరుగుతుందని విశ్వసిస్తున్నాం. అమెరికాలో చమురు, గ్యాస్ వాణిజ్యంపైనా దృష్టిపెడతాం. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్ష్యం” అని తెలిపారు.

**భారత్‌ది తటస్థ వైఖరి కాదు..** రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతలపైనా మోదీ మాట్లాడారు. “యుద్ధం విషయంలో భారత్‌ది తటస్థ వైఖరి కాదు. మేం శాంతి వైపు నిలబడతాం. ఇది యుద్ధాల శకం కాదని ఇదివరకే రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పా. ఉద్రిక్తతలను ఆపడానికి ట్రంప్ తీసుకుంటున్న చర్యలకు మద్దతిస్తున్నా” అని మోదీ వెల్లడించారు.

**మనం కలిస్తే మెగా: మోదీ**

ట్రంప్ ఎన్నికల ప్రచార సమయంలో ‘మేక్ అమెరికా గ్రేట్ అగైన్’ అనే నినాదాన్ని విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లారు. దీనినుంచి స్ఫూర్తి పొందుతూ తాను కూడా ‘మేక్ ఇండియా గ్రేట్ అగైన్ నినాదం ఇస్తున్నట్లు మోదీ ఈసందర్భంగా తెలిపారు. MAGA, MIGA కలిస్తే ‘మెగా’ భాగస్వామ్యం అవుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

## డ్రైవర్ కావాలనుకునే వారికి బంపర్ ఆఫర్ ప్రకటించిన తెలంగాణ ఆర్టీసీ!

**భారీ వాహనాలపై హెవీ వెహికల్?పై ఆర్టీసీ సంస్థ నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. 10 రోజుల పాటు ప్రత్యక్ష బోధన ఉంటుంది. ట్రైనింగ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు, బస్సును ఎలా ఆపరేట్ చేయాలి.. యూటర్న్, ఇతర వాహనాలకు ఓవర్ టేక్ చేయడం ఇతరత్రా మెలకువలు నేర్పుతారు.**

డ్రైవింగ్ నేర్చుకోవాలని చాలామంది ఆరాటపడుతూ ఉంటారు. అయితే టూ వీలర్స్, 4 వీలర్స్ శిక్షణ ఇచ్చేందుకు కుప్పలు తెప్పలుగా డ్రైవింగ్ స్కూల్స్ అందుబాటులో ఉన్నాయి.



అయితే భారీ వాహనాలు నేర్చుకోవాలంటే మాత్రం కాస్త ఇబ్బందే. ఎందుకంటే ఈ ట్రైనింగ్ సెంటర్స్ చాలా తక్కువ. అంతేకాదు.. కాస్త పైకం కూడా ఎక్కువే అవుతుంది. దీంతో భారీ వాహనాలు డ్రైవ్ చేయాలనే ఆసక్తికి ఉన్నప్పటికీ.. అటు వైపు చాలామంది మొగ్గు చూపరు. మరికొందరు ఆ వాహనాల్లో పనికి కుదిరి.. కొంతకాలానికి నొచ్చుకుంటున్నారు. అయితే ఆర్టీసీ ఈ సర్వీసు అందించేందుకు ముందుకొచ్చింది. నిర్మల్ RTC డిపో ఆధ్వర్యంలో భారీ వాహనాల డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. భారీ వాహనాలపై హెవీ వెహికల్?పై ఆర్టీసీ సంస్థ నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. 10 రోజుల పాటు ప్రత్యక్ష బోధన ఉంటుంది. ట్రైనింగ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు, బస్సును ఎలా ఆపరేట్ చేయాలి.. యూటర్న్, ఇతర వాహనాలకు ఓవర్ టేక్ చేయడం ఇతరత్రా మెలకువలు నేర్పుతారు. డ్రైవింగ్‌లో పట్టు సాధించేందుకు అన్ని సూచనలు, సలహాలను ఇస్తారు. ఈ శిక్షణ కోసం బస్ డిపో ఆవరణలోని భవనంలో ఓ గదిలో ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు. రూల్స్ గురించి తెలిపే బొమ్మల చార్టు రెడీ చేశారు. మిగతా 20 రోజుల్లో.. ప్రతి రోజూ 8 నుంచి 10 కిలోమీటర్ల వరకు డ్రైవింగ్ చేయిస్తారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా 2 స్టీరింగులు ఉన్నటువంటి బస్సును ఉపయోగిస్తారు. ఏకాగ్రత, ఫిట్‌నెస్ కోసం చిన్న చిన్న వర్కువుట్స్, యోగా వంటివి చేయిస్తారు. ట్రైనింగ్‌లో భాగంగా యాంటీ బ్రేక్ సిస్టం, ఎలక్ట్రానిక్ కంట్రోల్ సిస్టం, చిన్న చిన్న రిపేర్స్‌పై కూడా అవగాహన కల్పిస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఒక్కో టీమ్‌లో 15 మందికి ట్రైనింగ్? ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ట్రైనింగ్ కోసం రుసుముగా రూ.15,600 పే చేయాలి. ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలైతే రూ.10 వేలు కడితే సరిపోతుంది. ట్రైనింగ్ తర్వాత సర్టిఫికెట్ ఇస్తారు. లైట్ మోటారు వెహికిల్, ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ ఉంటేనే ట్రైనింగ్‌కు అర్హులు. ఏమైనా సందేహాలుంటే.. సెల్?ఫోన్? నెంబర్ 73828 42443కు కాల్ చేయాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.


# ఏపీలో భానుడి ప్రతాపం మొదలైంది..!!

**ఎండలు అప్పుడే దంచికొడుతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవు తున్నాయి. పొద్దున్న వేడి.. రాత్రి చలితో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే 3 రోజులు ఏపీలో వాతావరణం ఎలా ఉండబోతోంది..**

దిగువ ట్రోపోఆవరణములో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో వాయువ్య దిశగా, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో తూర్పు, ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇలా..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :- ఈరోజు, రేపు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు కురిసే అవకాశంఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణముగా కంటే 3 నుండి 5 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణముగా కంటే 3 నుండి 5 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.




**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :- ఈరోజు, రేపు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు కురిసే అవకాశంఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణముగా కంటే 3 నుండి 5 డిగ్రీల సెంటగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణముగా కంటే 3 నుండి 5 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**రాయలసీమ :- ఈరోజు ,రేపు, ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణముగా కంటే 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

### కన్నులపండువగా శ్రీరామానుజాచార్య...

# 108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలు..

**వైభవంగా గజవాహన సేవ..**

**శ్రీరామానుజాచార్య – 108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. సమతాకుంభ్ మహోత్సవాల్లో మరో మహాద్భుతం గరుడసేవలు. సాకేత రామచంద్రస్వామికి గజవాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఐశ్వర్యానికి చిహ్నమైన గజవాహనంపై విహరించే స్వామిని దర్శించుకుంటే ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. అంతేకాదు గజ వాహన సేవ చాలా విశిష్టమైనదిగా భావిస్తుంటారు.**

శ్రీరామానుజాచార్య–108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆ భగవంతుడి 108 రూపాలతో కలిసి భగవద్రామానుజులకి, మర్యాదగా చేసే ఆచార్య వరివస్య కార్యక్రమం గురువారం కన్నుల పండువగా సాగింది. ఓం సాకేత పురవాసాయ వైకుంఠాయ నమః అంటూ శ్రీరంగనాథుడు పంపిన మర్యాదలను సమతామూర్తికి సమర్పించారు. 108 దివ్యదేశ శ్రీ మూర్తుల రూపంలో.. పెరుమాళ్ల శేషమాలలు, వస్త్రాలను సువర్ణ రామానుజులకు సమర్పించే ఆచార్య వరివస్య కార్యక్రమం వేడుకగా సాగింది. ఈ 108 దివ్యదేశాలలోని పెరుమాళ్ళ అనుగ్రహం, ప్రేరణలతోనే భగవద్రామానుజులు భక్తి సంప్రదాయాన్ని పునరుద్ధరించి, ప్రచారం చేశారన్నారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి. భద్రవేదిలో వేంచేసి నిత్యారాధనలు అందుకుంటున్న స్వర్ణరామానుజుల వారికి, సమతా ప్రాంగణంలోని 108 దివ్యదేశాల నుండే కాక, దివ్యసాకేత ఆలయాల నుంచి మర్యాద సమర్పణ అత్యంత వైభవోపేతంగా జరిగింది. అదే సమయంలో శ్రీరామానుజుల తరపున ఆయా దివ్యదేశ పెరుమాళ్ళకి ఆళ్వార్ల పాశురాలతో దివ్యప్రబంధ స్వాములు మంగళాశాసనములు సమర్పించారు.

**వైభవంగా గజవాహన సేవ..** తీర్థగోష్ఠి పూర్తయ్యాక గరుడ సేవలో వేంచేసిన పెరుమాళ్లకి సామూహిక తిరుమంజన సేవలు జరిగాయి. 18 మంది పెరుమాళ్లకి ఒకే వేదిక మీద తిరుమంజన సేవలు జరగటం సమతాకుంభ్ ఉత్సవాల ప్రత్యేకత..సాయంత్రం సాకేత రామచంద్రస్వామికి గజవాహన సేవ జరిగింది. గజ వాహనారూఢుడైన స్వామిని దర్శిస్తే ఏనుగంత సమస్య కూడా తొలగిపోతుందని శాస్త్ర వచనం.. అంతేకాదు గజ వాహన సేవ చాలా విశిష్టమైనదిగా భావిస్తుంటారు. ఐశ్వర్యానికి చిహ్నమైన గజవాహనంపై విహరించే స్వామిని దర్శించుకుంటే ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. సమతాకుంభ్ మహోత్సవాల్లో మరో మహాద్భుతం గరుడసేవలు. ఏ క్షేత్రంలోనైనా.. గరిష్టంగా 9 లేదా 11 గరుడ వాహన సేవలుంటాయి. సమతా స్ఫూర్తి కేంద్రంలో 18 గరుడ వాహనాలపై 18 మంది దివ్యదేశాధీశుల ఉరేగింపును చూడొచ్చు. సమతాకుంభ్ వార్షికోత్సవాల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొని, చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఉత్సవాలకు విశేషంగా తరలివస్తున్న భక్తులు.. నిత్యం జరిగే కైంకర్యాలతో పాటు విశేషోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

సమతా కుంభ్ 2025 –108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలు ఐదో రోజు (14-02-2025) శుక్రవారం ముఖ్య కార్యక్రమాలు

ఉదయం 11 గంటలకు లక్ష్మీపూజ

ఉదయం 11.30 గంటలకు గద్యత్రయ పారాయణము

సాయంత్రం సాకేత రామచంద్రప్రభువుకు అశ్వ వాహన సేవ, 18 గరుడ సేవలు

### దెయ్యాలు రాత్రికి రాత్రే కట్టిన

### ఈ మిస్టరీ శివాలయం గురించి

# మీకు తెలుసా..?

**భారతదేశపు రహస్య దేవాలయం.. దెయ్యాలు రాత్రికి రాత్రే కట్టిన శివాలయం గురించి మీకు తెలుసా..? కకాన్‌మఠ్ దేవాలయం అద్భుత నిర్మాణం. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఖజురాహో సమీపంలో ఉన్న కకాన్‌మఠ్ దేవాలయం పురాతన భారతీయ శిల్ప కళా నైపుణ్యానికి ఒక అద్భుత నిదర్శనం.**

కకాన్‌మఠ్ దేవాలయం సంక్లిష్టమైన డిజైన్, దాని చుట్టూ అల్లుకున్న కథల కారణంగా శతాబ్దాలుగా సందర్శకులను ఆకర్షిస్తోంది. ఈ ఆలయం ప్రత్యేకత ఏమిటంటే దీనిని దెయ్యాలు రాత్రికి రాత్రే నిర్మించాయని స్థానికులు నమ్ముతారు. ఈ దేవాలయం గురించి



పూర్తి వివరాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**రాత్రికి రాత్రే నిర్మాణం..?** స్థానిక పురాణాల ప్రకారం కకాన్‌మఠ్ దేవాలయాన్ని అతీంద్రియ శక్తులు ముఖ్యంగా దెయ్యాలు ఒక్క రాత్రిలోనే నిర్మించాయి. దెయ్యాలు ఎక్కడెక్కడి నుండో పెద్ద పెద్ద రాళ్లను తెచ్చి వాటిని ఒకదానిపై ఒకటి పేర్చి ఈ ఆలయాన్ని నిర్మించాయని చెబుతారు. ఈ కథ ఎంతవరకు నిజమో తెలియదు కానీ ఇది ఆలయం గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచి ఈ కథ వినేవారికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.


**నిర్మాణ రహస్యం..** సాధారణంగా పురాతన దేవాలయాల నిర్మాణంలో సిమెంట్, సున్నం లేదా ఇతర బంధన పదార్థాలను ఉపయోగిస్తారు. కానీ కకాన్‌మఠ్ దేవాలయం విషయంలో అలా జరగలేదు. ఇక్కడ రాళ్లను ఒకదానిపై ఒకటి పేర్చి, ఎటువంటి సిమెంట్ లాంటి పదార్థం ఉపయోగించకుండానే ఆలయాన్ని నిర్మించారు. ఈ రాళ్ల పేర్పు ఎంత ఖచ్చితంగా ఉందంటే నేటికీ ఆ రాళ్లు కదలకుండా ఒకదానిపై ఒకటి నిలబడి ఉన్నాయి. ఈ నిర్మాణం వెనుక ఉన్న రహస్యం నేటికీ ఎవరికీ తెలియదు. ఇది ఇంజనీరింగ్ లకు కూడా అద్భుతంగా కనిపిస్తుంది.

**దేవాలయం నిలబడటానికి కారణం..** ఈ దేవాలయం వందల సంవత్సరాలుగా చెక్కుచెదరకుండా నిలబడి ఉండటం వెనుక కారణం ఏమిటన్నది ఒక పెద్ద ప్రశ్న. కొందరు దీనిని దేవుని మహిమ అంటారు. మరికొందరు దీనిని నిర్మాణ నైపుణ్యం అంటారు. రాళ్లను పేర్చడంలో గల నైపుణ్యం, ఖచ్చితత్వం వల్లనే ఇది సాధ్యమైందని కొందరు వాదిస్తారు. అయితే దీని వెనుక అతీత శక్తులు ఉన్నాయని నమ్మేవారు కూడా ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ కకాన్‌మఠ్ దేవాలయం నేటికీ ఒక మిస్టరీగానే మిగిలిపోయింది.

**పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణ..** కకాన్‌మఠ్ దేవాలయం, ఆలయ ప్రత్యేక నిర్మాణ శైలి, చుట్టుపక్కల ప్రకృతి రమణీయత కారణంగా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇక్కడి శిల్పాలు, రాతి నిర్మాణాలు చూపరులను మంత్రముగ్ధులను చేస్తాయి. చరిత్ర, ఆధ్యాత్మికతను ఇష్టపడేవారికి ఈ దేవాలయం ఒక ప్రత్యేక అనుభూతిని అందిస్తుంది. ఈ ఆలయాన్ని సందర్శించడం ఒక మరపురాని అనుభవంగా నిలుస్తుంది.

## గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య

**దేవనకొండ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు మాలిక్ భాష, గ్రామపంచాయతీ సిబ్బంది మహేష్ ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు



తీసుకువచ్చిన గొప్ప నాయ కుడు దామోదరం సంజీవయ్య అని పాలనలో కూడా తనదైన ముద్రవేసి.. ప్రజల హృదయాల్లో నిలిచి పోయారు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, బూత్ ఇన్చార్జిలు టగోట మురళి, ఎర్రగోటి బాలు,మజీద్,మదీన్, పంచాయతీ సిబ్బంది ఇనైతుల్ల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### రబీ పంట ధాన్యం సేకరణకు...

## ముందస్తు చర్యలు

**సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** రాబోవు 2024-25 రబీ పంట కాలములో ధాన్యం కొనుగోలుకు ధాన్యం పండించు రైతుల ఖచ్చిత వివరములు పూర్తి



పారదర్శకముగా పంట నమోదు చేసి, ఈ కెవైసి త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికా రులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో 2024-25 రబీ ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళిక అమలు లో భాగముగా జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ అధికారి జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్, తూనీకలు, కొలతల సహాయ కంట్రోలర్ జిల్లా కోపరేటివ్ అధికారి, దాన్యం కొనుగోలు సహాయ ఏజన్సీల జిల్లా అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు,అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వ్యవసాయ శాఖ వారిచే నమోదు చేయబడిన ఆ పంట ఆధారముగా మాత్రమే జరుగుతుందని, జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతు పేరును కౌలు రైతుల పేర్లను ఖచ్చితముగానమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుటకు కావలసిన గోనే సంచులను రైస్ మిల్లర్లు ముందస్తుగానే పరిశీలించి మంచి స్థితిలో గల గోనే సంచులను ముందుగానే జిల్లా కోపరేటివ్ అధికారి నిర్దేశించిన గోడౌన్లలో ఉంచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై,ప్రభుత్వం రైతులకు కల్పించు సౌకర్యములపై చెల్లించు ఖర్చుల విషయములను రైతులకు గ్రామసభల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలని, కరపత్రములు, బ్యానర్లు ద్వారా కూడా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ వి శ్రీలక్ష్మి, డీఎస్ఓ ఆర్ ఎస్ ఎస్ రాజు, డిసివో శ్రీనివాస్, అర్టీ వో మదాని,వివిధ శాఖల అధికారులు,రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ రోడ్డుకు భూమి పూజ చేసిన

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**సంజామల ఫ్రిబ్రవరి 14 సూర్య న్యూస్** సంజామల నుండి ముదిగేడు వరకు ఆరు కిలోమీటర్లు డబుల్ రోడ్డు కు 12.58కోట్ల రూపాయలతో రోడ్లు మరియు భవనముల



శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, విలేకరుల సమావేశం లో మంత్రి మాట్లాడు తూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చెయ్యకుండా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి నారు కాంట్రా క్టర్లకు చెల్లించవలసిన 2500 కోట్లు పెండింగ్ లో పెడితే ఈరోజు మా కూటమి ప్రభుత్వం పెండింగ్ లో వున్నా బిల్లులు అన్ని చెల్లించింది రాష్ట్రం లో వున్న రోడ్లు అన్ని గుంతలు ఉంటే ఇప్పుడు మా కూటమి ప్రభుత్వం 1080 కోట్లతో గుంతలు పుడ్చే కార్యక్రమం చేపట్టినాము మొత్తం మీద మేనిఫెస్టో లో ఏమి చెప్పినామో రాబోవు మూడు నెలల కాలములో అన్ని పూర్తి చేస్తాము అని మంత్రి చెప్పడము జరిగింది. ఈ కార్యక్రమానికి రోడ్లు శాఖ అధికారులు సంజామల ఎంపిడిఓ సాల్మన్, తహసీల్దార్ అనీల్ కుమార్, ఏవో విజయకుమార్ రెడ్డి, సంజామల టిడిపి నాయకుడు పెండెకంటి కిరణ్ కుమార్ ప్రజలు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు

## ఆళ్లగడ్డ క్రీడాకారుడు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** : ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు



అల్లగడ్డ విశ్వశాంతి స్కూల్ విద్యార్థి నాగ ఉత్తేజ్ ఎంపికైనట్లు విశ్వశాంతి స్కూల్ నిర్వాహకులు శ్రీనాథ్ రెడ్డి ,హెడ్ మిస్సెస్ తెలిపారు. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ మా విశ్వశాంతి స్కూల్లో గతంలో కూడా ఫుట్బాల్ క్రికెట్ హ్యాండ్ బాల్ సాఫ్టాల్ యోగ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారని క్రీడలను ప్రోత్సహించడంలో మేము క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు.క్రీడాకారుల శిక్షణ ఇచ్చున్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయుడు విక్రమ్ కి కోచ్ డిపి సుబ్బరాయుడు కి అభినందిస్తూ విద్యార్థిని విద్యార్ధులకు ఇంకా మెరుగైన శిక్షణ ఇవ్వాలని చెప్పారు.

## 22 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

**మహానంది ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** మహానంది గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఆర్. వెంకటరమణ ఆదేశాల మేరకు, జిల్లా అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి. కృష్ణమోహన్ రెడ్డి దృష్టిలోపం గల 22 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను సరఫరా చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నంద్యాల జిల్లా వ్యాప్తంగా 1,68, 996 పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, వారిలో 21,969 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు నిర్ధారించి, వారిలో 3,961 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. కంటి దృష్టిలోపాలు నివారించాలంటే, విద్యార్థులు 25 నుంచి 30




సెంటీమీటర్ల దూరంలో మంచి వెలుతురులో, పుస్తకాలను చదువుకోవాలన్నారు. విద్యార్థులు టీవీలు,ల్యాప్ టాప్, ఆండ్రాయిడ్ సెల్ ఫోన్స్ ,ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లను ఎక్కువ సమయం ఉపయోగించరాదని, దీనివలన కంటిలో ఒత్తిడి పెరిగి దృష్టి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. గాజుల పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ . ఎం.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో కంటి సమస్యలు నివారించాలంటే, ఆకుపచ్చని ఆకుకూరలు, కూరగాయలు, పోషకాహార విలువలు కలిగిన పదార్థాలను ఆహారంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవణమ్మ, టిడిపి నేతలు గంగవరపు శశికళ కొండారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి,సిహెచ్ఓ నాగమల్లేశ్వరి ,ఎం పి హెచ్ ఎస్ లక్ష్మీదేవి, ఏఎన్ఎం దుర్గాదేవి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

**10వ తరగతి విద్యార్థినులపై శ్రద్ధ పెట్టండి**

**కేజీబీవీ ఉపాధ్యాయినులకు పలు సూచనలు చేసిన డీఈవో**

**మహానంది ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని తిమ్మాపురం కేజీబీవీని నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం



ఉదయం 7:30 కే కేజీబీవీ వసతిగృహాన్ని పరిశీలించారు. విద్యార్థులు తీసుకునే రాగి జావా , అల్పాహారం గురించి ఆరా తీశారు. విద్యార్థినులతో పాటు అక్కడే ఆయన అల్పాహారం తీసుకున్నారు. వంటగది శుభ్రతను పరిశీలించారు.. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను క్రమం తప్పకుండా పాటించాలని కోరారు.. డీఈఓ ఆకస్మిక తనిఖీలో పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు మహానంది మండల విద్యాధికారి రామసుబ్బయ్య తెలిపారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

### ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి నీ కలిసి వినతి పత్రం ఇచ్చిన

## స్టేట్ పిజిటి,జిల్లా పిజిటి నాయకులు

**పులివెందుల ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని పిజిటి స్టేట్ కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు,కడప జిల్లా పిజిటి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆవుల వెంకట్ కలిసి హై స్కూల్ ప్లస్ మరియు పిజిటి సమస్యలపై కలిసి చర్చించి వినతి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్



వ్యవస్థను ఎవరు రద్దు చేయలేదని,మీడియాలో వచ్చే కథనాలను మీరు నమ్మవద్దని వారు తెలియజేయడం జరిగింది. అంతే కాకుండా ఆయన సాను కూలంగా స్పందిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీజీటీ అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు,పిజిటి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆవుల వెంకట్,ప్రధాన కార్యదర్శి కే.సురేష్ కుమార్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు అవ్వారి రమేష్,జిల్లా ఉపాధ్యక్షుల గుర్నాథ్ రెడ్డి,రామ గంగిరెడ్డి,విశ్వనాథ్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చండం నా పూర్వ జన్మ సుకృతం

**: లేపాక్షి ఆలయ చైర్మన్**

**హిందూపురం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ శుక్రవారం దాదాపు 85 మంది మహిళలకు ఉచితంగా



పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్థులకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి సభ్యులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి రైతులు విశిష్ట సంఖ్య నెంబర్ నమోదు

## చేసుకోవాలి:ఏఓ శివ శంకర్

**హలహర్వి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** పోలం ఉన్న రైతులందరు విశిష్ట సంఖ్య ( యూనిక్ ఐడి) నెంబర్ ను నమోదు చేసుకోవాలని ఏఓ శివ శంకర్ అన్నారు. శుక్రవారం హలహర్వి రైతు సేవా కేంద్రంలోని బహుళ విస్తరణ అధికారు లకు,గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతు విశిష్ట సంఖ్య శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా



డుతూ రైతులందరు పోలం సంబంధించిన జిరక్స్ లు తిసుకొని రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి విఏఏలతో యూనికు ఐడి నెంబర్ ను నమోదు చేయించికోవాలిని సూచించారు. ఈ యూనిక్ ఐడి నెంబర్ ద్వారా రైతుకు గుర్తింపు కార్డు వస్తుంది. ఈ గుర్తింపు కార్డు ఉంటేనే భవిష్యత్తులో పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,విత్తనాలు, పురుగుమందులు ఎరువులు,రైతుకు సబ్సిడీ పథకాలన్నీ కూడా ఈ కార్డు ఉంటేనే వర్తిస్తాయి. కావున త్వరగా మీ రైతు సేవా కేంద్రం దగ్గరికి వెళ్లి ప్రతి రైతు కూడా ఈ విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. రబి సీజన్లో వేసిన ప్రతి రైతులు తమ పంటలను పంట నమోదు చేయించుకుని ఈకేవైసి తప్పకుండా చేయించుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్లో వేసిన కంది పంటను ప్రభుత్వం మార్క్ఫెడ్ మరియు నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుంది మద్దతు ధర 7550/- క్వింటాకు..కంది పంట వేసిన రైతులందరూ ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీఈఓలు మరియు విఏఏలు,ఎఈఓ శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

### గొప్ప మనసును చాటుకున్న

## తాసిల్దార్ రాఘవరెడ్డి

**తాసిల్దారుని అభినందిస్తున్న మణుగూరు ప్రజలు**

**పినపాక ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** పెద్దిపెల్లి గ్రామానికి చెందిన పొడియం దేవా ఇటీవల తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిపోయింది. అతను హాస్పిటల్లో చేరినా, ఆరోగ్య శ్రీ కార్డు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆపరేషన్ చేయించుకునే అవకాశం లేకుండా పోయింది. వైద్యులు అతని కాలి శస్త్రచికిత్స కోసం 90వేలు ఖర్చు అవుతుందని తెలపడంతో మధ్యతరగతి కుటుంబం ఏమి చేయాలో పాలు పోక సతమతమవుతున్న క్రమంలోఈ విషయం తెలుసుకున్న మణుగూరు మండల తహసీల్దార్ రాఘవరెడ్డి మానవతా ధృక్పథంతో వెంటనే స్పందించి, తన స్వంత డబ్బులతో అతన్ని హైదరాబాద్కు పంపించి, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ చొరవతో దేవాకు అత్యవసర శస్త్రచికిత్స, నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం అతని ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది. తహసీల్దార్ రాఘవరెడ్డి మానవీయ స్పందన పట్ల గ్రామస్థులు, దేవా కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు





తెలియజేస్తూ, “ఇలాంటి మంచి అధికారులే సమాజానికి అవసరం” అని ప్రశంసించారు. “పేదవాళ్ల కష్టాలను చూసి వెనుకంజ వేయకుండా, తన సొంత డబ్బులతో సహాయం చేసి ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందించడానికి ప్రయత్నించడం తహసీల్దార్ గొప్ప మనసును నాటుకున్నారని పలువురు అభినందనలు తెలిపారు.

### కూటమి బలపరిచిన అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్....

## విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పోలవరం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** : బుట్టాయిగూడెం మండలం బూసిరాజు పల్లి,పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ కొరకు ఈనెల 27 న జరుగుతున్న ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బూత్ ఇన్చార్జులు కష్టపడి ప్రతి గ్రాడ్యుయేట్ ను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ పై వేసి రాజశేఖర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ట్రై కర్ చైర్మన్%డ% పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిబోరగం శ్రీనివాసులు తెలిపారు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజక



వర్గంలో సుమారు 5600 ఓట్లు గాను ప్రతి గ్రాడ్యుయేట్ కూటమి తరపున నిలబడి %మీాజ% పేరా బత్తుల రాజశేఖర్ తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఎమ్మెల్సీ పరిశీలకులు పుచ్చ విజయకుమార్ మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండ లంలో ఉన్న రెండు బూతులు ఇన్చార్జులు, మండలంలో ఉన్న సుమారు 900 ఓట్లు గాను ప్రతి ఒక్క ఓటర్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు బూత్ఇన్చార్జిలు వెళ్లి తమ ఓటును కూటమి అభ్యర్థి పెరబత్తుల రాజశేఖర్ ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక`వర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరటం సాయి, గడ్డమడుగు రవికుమార్, పారేపల్లి రామారావు, మొగపర్తి సోంబాబు, పారేపల్లి నరేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్ బుక్
# రాజ్యాంగానికి తెరలేపారు

**సూపర్ సిక్స్ పథకాలను మరచి - రెడ్ బుక్ పాలనకు ఆజ్యం పోస్తున్నారు**

**- ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగానికి తెరలేపారని, సూపర్ సిక్స్ పథకాలను మరచి రెడ్ బుక్ పాలనకు ఆజ్యం




పోస్తున్నారని ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు కావస్తున్న ఇంతవరకు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. అంతేకాకుండా రెడ్ బుక్ పాలన ద్వారా నారా లోకేష్ పాదయాత్రలో చెప్పిన విధంగా అక్రమ అరెస్టులు చేపట్టి వైకాపా నాయకులను కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే మాజీ వైకాపా ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ని అక్రమంగా అరెస్టు చేసి ఒకేరోజులో రిమాండ్ తరలించటం పట్ల తీవ్రంగా ఖండించారు. ఎప్పుడో రెండు సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనకు ఇప్పుడు వల్లభనేని వంశీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయటం నారా లోకేష్ రెడ్ బుక్ పాలనకు నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఇప్పటిదాకా ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయని ప్రభుత్వం రెడ్ బుక్ పాలన మాత్రం అమలు చేసిందని యద్దేవ చేశారు. అంతేకాకుండా వల్లభనేని వంశీ అక్రమ అరెస్టు ఓ సినీఫక్కీలో మాదిరిగా చేయటం పట్ల అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కాకుండా , ప్రజా సంక్షేమం పట్ల దృష్టి సారించాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు హితవుపలికారు. అంతేకాకుండా పోలీసులు సైతం వల్లభనేని వంశీ విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించటం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో కేవలం తెదేపా ప్రభుత్వం మాత్రమే ఉండదని తిరిగి తాము కూడా అధికారంలోకి వస్తామని అప్పుడు ఇలాంటి అక్రమ అరెస్టులకు సరైన సమాధానం చెబుతామని అన్నారు. వెంటనే వల్లభనేని వంశీని విడుదల చేసి, రాష్ట్ర పాలనపట్ల దృష్టి సారించాలని ఆయన అన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన
# ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్

**ఆలూరు నియోజకవర్గం సమస్యలు సీఎం దృష్టికి....**

**కర్నూలు బ్యూరో ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అమరావతిలో కలిశారు. ఆయనతో



కలిసి ఆలూరు నియోజకవర్గంలోని సమస్యలు వాటి నివారణ పట్ల చర్చించారు. ఇందులో భాగంగానే ఆలూరు నియోజకవర్గంలో ఎక్కువగా వలసల నివారణ పై సీఎం దృష్టి సారించాలని కోరారు. అలాగే ఆలూరు నియోజకవర్గ ప్రజలకు జీవనాడిగా ఉన్న వేదవతి ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అంతేకాకుండా నగరుడైన ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలని ఆలూరు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను సీఎం చంద్రబాబు కు వివరించారు. అలాగే ఆలూరు ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రవి యాదవ్ కార్యకర్తలు బివిజి టీం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు
# క్రీడల్లో రాణించాలి

**శ్రీవిద్యాలయ స్కూల్ ప్రిన్సిపల్ జి, సురేష్**

**ఏలూరు బ్యూరో భీమడోలు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను రాణించాలని శ్రీ విద్యాలయ పాఠశాల ప్రిన్సిపల్ గేదెల సురేష్ అన్నారు.



ఫిబ్రవరి 9వ తేదీన ఆదివారం జరిగిన అబాకస్ కాంపిటీషన్లో డిస్టిక్ లెవెల్ లో ద్వితీయ బహుమతి పొందిన గరికపాటి పార్థుకి, స్టేట్ లెవెల్ లో తృతీయ బహుమతి పొందిన ముసల భాను కిషోర్ కి అబాకస్ ట్రైనింగ్ ఇచ్చిన అలేఖ్య టీచర్ కి శ్రీవిద్యాలయ స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని చదువుల్లో రాణించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, క్రీడల ద్వారా శరీర దారుఢ్యం తో పాటు మానసిక ధైర్యం పెంపొందుతుందని చిన్న తనం నుంచే గెలవడం అలవర్చుకుంటే జీవితంలో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినా తట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు
# ఘనంగా నివాళులు

**: ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** పట్టణం లో ఎంపీడీవో కార్యాలయంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమంలో భాగంగా వారికి



ఘనంగా ఎంపీడీవో సాయి మనోహర్, సిబ్బంది అందరూ నివాళులర్పించారు. తదుపరి వారి చిత్రపటానికి పూలు వేసి అందరూ నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఒక భారతీయ రాజకీయ నాయకుడిగా మంచి గుర్తింపు పొందుతూ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగిందని తెలిపారు. సంజీవయ్య భారత దేశ రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రి, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అయినారని తెలిపారు. దేశంలోనే ప్రముఖ న్యాయ సంస్థలలో ఒకటైన విశాఖపట్నంలోని దామోదరపు సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వాలయం ఆయన గౌరవార్థం పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 2008 ఫిబ్రవరి 14న తపాలా బిళ్ళను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సంజీవయ్య ఖాళీ సమయాల్లో తెలుగులో సాహిత్య వ్యాసాలు కవిత్వం రాసేవారని తెలిపారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**భవ సాగరాన్ని దాటించేది భగవన్నామమే : డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 14సూర్య న్యూస్** భవ సాగరాన్ని దాటించేది భగవంతుడి నామమేనని, భగవంతుడు – భగవన్నామం వేరు కాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం, మిలిటరీ కాలనీలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై గీతా ప్రచారకులు యం.నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాలబండ



నీలకంఠ, కమిటీ సభ్యులు బోడ గోవిందు, యు.టి. వి. రామన్న, ఆలయ అర్చకులు జి.పి. గోపాల్ స్వామి, భజన మండలి అధ్యక్షులు గోరంట్ల పాండు, హార్మోనిష్టు రామాంజనేయులు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఆర్. సత్యనారాయణ రెడ్డి, జిల్లా గోరక్షా సంయోజక్ శ్రీరాములు యాదవ్, సత్సంగ ప్రముఖ్ దమాం జగదీశ్,




మహిళా ప్రముఖ్ తులశమ్మ, ధర్మ రక్షక్ వి.మహేశ్, గురురాజు, యం.నాగరాజు, బోడ అన్నపూర్ణమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి, శారద, గీతా, ఉషారాణి, కె.శేఖర్, తిరుమలమ్మ, లక్ష్మీతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయమూర్తిపై...
# దాడి అమానుషం

**తీవ్ర నిరసన వ్యక్తం చేసిన మణుగూరు న్యాయవాదులు**

**పినపాక ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** రంగారెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు మహిళా న్యాయమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు బార్ అసోసియేషన్



ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా న్యాయవా దులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు బహిష్కరించి, నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ., న్యాయ వ్యవస్థకు అండగా నిలవాల్సిన సమాజంలో, న్యాయమూర్తులపై ఇలాంటి దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, దోషులకు కఠిన శిక్ష విధించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చీర్రా సరస్వతి, దాసరి కవిత, అంకం సర్వేశ్వరరావు, కామసాని వీర మధుసూదన్, రుద్రా వెంకట్, నిమ్మను కోటి సావిత్రి, కూర్మా విజయ రావు, జాడి చుక్క రావు, పోశం భాస్కరరావు, నాగార్జున రెడ్డి, రమేష్, మోహన్ సాయి, సునీత, సుస్మిత, సాంబ, బిక్కసాని శ్రీనివాస్, కందిమల్ల నరసింహారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

**మంత్రాలయం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం లో శుక్రవారం దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకలను హై స్కూల్ నందు






ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా పాఠశాల కమిటీ చైర్మన్ నర్సింలు పాల్గొన్నారు. ప్రదానోపాధ్యాయుడు హంపయ్య అధ్యక్షతన నిర్వహించి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రదానోపాధ్యాయుడు పహంపయ్య మాట్లాడుతూ సంజీవయ్య గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం గోరంట్ల చంద్ర శేఖర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం లో జన్మించిన సంజీవయ్య నీతి కి , నిజాయితీ, కి మారుపేరు అని అందుకే దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి గా కీర్తి గతించారన్నారు. సంజీవయ్య హాయాంలో నే ఈ రాష్ట్రంలో పేదలకు వేల ఎకరాల భూమిని పంచడం జరిగిందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠోబరావు, ప్రసన్న కుమారి, వరలక్ష్మి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆవుల అక్రమ తరలింపును...
# అడ్డుకున్న బిజెపి నేతలు

**ఏలూరు బ్యూరో/దెందులూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** ఎలాంటి అనుమతులు లేకుండ అక్రమంగా తరలిస్తున్న గోవులతో వెళుతున్న ఏపీ 37 వి 57 80 లారీని దెందులూరు మండలం సోమవరప్పాడు పెట్రోల్ బంకు సమీపంలో భారతీయ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య




వెంకటకృష్ణ, జనసేన నాయకులు కృష్ణ,వి రవి రాజా,బిజెపి నాయకులు మానికొండ రమేష్ లు లారీ కంటైనర్ అడ్డుకుని అక్రమంగా గో వరకు వెళ్తున్నాయంటూ నినాదాలు చేసి నిరసన తెలిపారు. తదుపరి డిఎస్పికి, దెందులూరు అసెంబ్లీ నియోజవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ ఫోన్లో సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వచ్చి కంటైనర్ తో పాటు ఆవులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకే
# మొదటి ప్రాధాన్యత ఓటును వేయండి

**ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు పార్లమెంటు సమన్వయకర్త రెడ్డి అప్పల నాయుడు**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న ఉమ్మడి కూటమి అభ్యర్థి పేరా




బత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి తమ మొదటి ప్రాధాన్యత ఓటును 1 అనే సంఖ్యకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం విధ్వంసానికి గురైందని, ఆంధ్ర రాష్ట్రాన్ని బాగు చేసుకునే బాధ్యత ఓటర్లందరూ తీసుకోవాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్ర మోడీల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జ్ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

# కామవరపుకోట హైస్కూల్ లో విజిలెన్స్ అధికారుల తనిఖి

**సదుపాయాలు మెరుగు పరచాలి...జిల్లా విజిలెన్స్ కమిటి సభ్యుడు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ**

**ఏలూరు బ్యూరో/చింతలపూడి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించు కుంటున్న విద్యార్థుల సంఖ్య తదితర వివరాలు ప్రధాన ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీ చేశారు. సరుకు నిల్వ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చెయ్యాలని సూచించారు. వంటశాలను చేరుకుని అక్కడి వసతులను, వంటకాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. నీటి శుద్ధి యంత్రం పని తీరు అడిగి తెలుసుకున్నారు. భోజన వితరణ జరిగే వరకు అక్కడే ఉండి



విధానాన్ని గమనించారు. విద్యార్థులతో విడివిడిగా ముచ్చటించి పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, రుచి, మెనూ అమలు, నీటి లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే వారు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని, చదువులో రాణిస్తారనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని, అమలులో ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు విజయకృష్ణ సూచించారు. విద్యార్థులు తమకున్న ఇబ్బందులు తెలిపారని, అన్ని వివరాలతో నివేదికను జిల్లా కలెక్టర్ కి అందజేస్తానని ఆయన తెలియచేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వంశీ అరెస్ట్ సక్రమమే

# ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట ఫిబ్రవరి14 సూర్య న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు చట్టప్రకారమే జరిగిందని, వైసీపీ నాయకుల మాఫియా సామ్రాజ్యాన్ని మొత్తాన్ని




ఏరేస్తామని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఈ విషయంపై జగ్గయ్యపేటలో రఘురామ్ స్వగృహంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రఘురామ్ మాట్లా డుతూ మాఫియా, క్రిమినల్ గ్యాంగ్ కింది నుంచి పైదాకా ఒక వ్యవస్థీకృత నేరాన్ని నడిపారో, ఆ నేరంలో హైలెవల్ భాగస్వామి వల్లభనేని వంశీ పట్టుబడ్డాడని అన్నారు.వైసీపీ పాలనలో ఎన్ని అక్రమ కేసులను బనాయించారు,ఎన్ని వేలమందిని దౌర్జన్యంగా కేసుల్లో ఇరికించి జైళ్లపాలు చేశారు. చివరికి చంద్రబాబును కూడా ఏమాత్రం ఆధారం లేని కేసులో 53 రోజులపాటు నిర్బంధిస్తే,యావత్ భారతదేశమే కాదు ప్రపంచమే ఇదేమీ వింత అని ఆశ్చర్యపోయి లక్షలాదిమంది రోడ్లపైకి వచ్చారు.ఇలాంటి దుష్ట పరిపాలనను ప్రజలు బహిష్కరించారని అన్నారు.ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ మా ప్రభుత్వంలో కక్షసాధింపుల్లేవు,చట్టప్రకారమే చర్యలు తీసుకుంటామని అన్నారు మా నాయకుడు, మా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటుంది,తప్పుచేస్తే ఎవర్ని ఉపేక్షించర న్నారు.ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్ జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వర్లు,జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షుడు మేక వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి మైనేని రాధా తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్ గణితంలో ప్రతిభ చాటిన

# ఉదయ్ కిరణ్ పాఠశాల విద్యార్థిని

**గోరంట్ల ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ వారు గణితాన్ని సులభతరంగా వేగంగా చేయడానికి ప్రవేశపెట్టిన వేదిక్ గణితములో జిల్లాస్థాయి,



రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గోరంట్ల మండలం ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వరలక్ష్మి జిల్లాలో రెండవ స్థానం సాధించింది, జనవరి 5న వేదిక్ మాథ్స్ జోనల్ లెవెల్ కాంపిటీషన్లో సత్యసాయి జిల్లా నుండి రెండవ స్థానం సాధించింది. అదేవిధంగా ఫిబ్రవరి 9న విజయవాడలో జరిగిన స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో మూడో స్థానం సాధించి తన ప్రతిభను చాటుకుంది . ఈ సందర్భంగా విద్యార్థినిని ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు, కరస్పాండెంట్ సుబ్రమణ్యం, వేదిక్ గణిత ఉపాధ్యాయురాలు నాగేశ్వరి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినికి విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ వారు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు.

## గడ్డం రాజగోపాల్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి

# నివాళులర్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** ధర్మవరం నియోజవర్గం ముదిగుబ్బ మండలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ యాదవ్, ఇటీవల అనారోగ్యంతో





మరణించారు. ఈ విషాద వార్తను తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆయన స్వగ్రామం మద్దన్నగారిపల్లికి వెళ్లి, గడ్డం రాజగోపాల్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన ఆత్మకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా, మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, మంచి భవిష్యత్తు ఉన్న నాయకుడిని, సమాజ సేవకుని కోల్పోవడం నిజంగా బాధాకరం. "గడ్డం రాజగోపాల్ యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా నిలబడి, అవసరమైన ప్రతి సహాయం అందిస్తాం. అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ, బిజెపి నాయకురాలు లీలావతి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు చిన్నారుల పోషణ,

# శిక్షణలపై అవగాహన

**జగ్గయ్యపేట ఫిబ్రవరి14 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో పట్టణ అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ శిక్షణ





కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు రెండవ రోజు శుక్రవారం కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ప్రభావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగ న్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోషణ,పూర్వ ప్రాథమిక విద్యకు శిక్షణ గురించి తెలియజేశారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలి.వారికి ఏ విధమైన పౌష్టికాహారం అందించాలి. వారి తల్లిదండ్రులకు ఏవిధంగా అవగాహన కల్పించాలన్న విషయాలను ఆమె తెలియజేశారు.అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలకు ఒకే రకమైన పౌష్టికాహారం కాకుండా అన్ని రకాల పౌష్టికాహారం అందించాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అంగన్వాడీ సూపర్ వైజర్ పి శారదా,టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేషన్ మాధురి, జగ్గయ్యపేట పట్టణ ఒక్కటి,రెండు సెక్టార్ల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాల మహానాడు జాతీయ కార్యాలయం జాతీయ అధ్యక్షులు

# రామోజీ ఇమ్మానియేల్ చేతులు మీదుగా ప్రారంభం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలో కొర్రపాడు రోడ్డు రమణ మహర్షి పాఠశాల ప్రక్కన ఎస్ ఎస్ కాంప్లెక్స్ 16వ రూమ్ నెంబర్ నందు రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ కార్యాలయం ప్రారంభించారు. రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్దపల్లి మురళి ప్రసాద్,రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కూ మార్,రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సి కె కుమార్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రం మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ కార్యాలయం శుక్రవారం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల సమస్యలకు ఎప్పుడు మేము అందుబాటులో ఉంటాం, అనేక ఉద్యమాలు



చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల కోసమే మేము ఈ కార్యాలయము ప్రారంభించడం జరిగినది. దళిత బడుగు బలహీన వర్గాలకు సమస్యలు ఏవైనా ఉంటే మా దగ్గరికి తీసుకురండి మేము ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు ఆకుమల్ల ప్రణయ్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణ, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కుమార్, రాయలసీమ అధ్యక్షులు చంద్రశేఖర్, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సి కె కుమార్, రాయలసీమ కార్యదర్శి అరుణ్ కుమార్, కడప జిల్లా ఉపాధ్యక్షులు సంగటి పుల్లయ్య, నంద్యాల జిల్లా సెక్రెటరీ లక్ష్మయ్య, ఎం ఆర్ పి ఎస్ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 14 బ్లాక్ డే..

### పుల్వామా ఉగ్రదాడికి ఆరేళ్లు

**గుంతకల్లు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 14 ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రేమికుల రోజును ఘనంగా జరుపుకుంటున్నారు. కానీ, భారత్‌కు మాత్రం బ్లాక్ డే.






2019 లో ఇదే రోజున జమ్ము కశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 40 మంది జవాన్లు వీరమరణం పొందారు. ఈ ఘటన జరిగి నేటికి ఆరేళ్లు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై లేత్‌పుర (అవంతిపురా సమీపం)లో బస్సులో ప్రయాణిస్తున్న సైనికులపై ఉగ్రవాదులు ఆత్మహుతి దాడికి పాల్పడ్డారు. దాదాపుగా 2500 మంది సైనికులతో 78 బస్సులు వెళ్తున్న సమయంలో 5వ బస్సుపై ఈ దాడి జరిగింది. దాడిలో పాల్గొన్న ఆ ఉగ్రవాది కూడా హతమయ్యాడు. జైషే మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడింది. ఈ ప్రమాదంలో బస్సు తునాతునకలైంది. జవాన్ల శరీరాలు ఛిద్రమయ్యాయి. ఈ దాడి తర్వాత అక్కడే దాక్కున్న ఉగ్రవాదులు సైనికులపైకి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. స్థానిక ఎస్.కే.పి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు పుల్వామా ఘటనను స్మరించుకుంటూ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ మన దేశంలో మన సైన్యం విరోచితంగా శత్రుదేశాలలో పోరాడుతూ మనల్ని రక్షిస్తున్నారు. కానీ జేష్ మహమ్మద్ ఉగ్రవాద సంస్థలోని ఒక ఆత్మహతి ఉగ్రవాది తనకు తాను కాల్చుకొని సుమారు 40 మంది మన భారత సైనికులు మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నీలం నారాయణ పాడిన దేశభక్తి గేయం అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్లు డాక్టర్ జనార్ధన్ శాస్త్రి, డాక్టర్ గోపి నాయక్ , ఎన్సిసి అధికారి డాక్టర్ ఈ.బాలకృష్ణ, ఎన్సిసి మరియు ఎన్.ఎస్. ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను పరామర్శించిన

# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట ఫిబ్రవరి14 సూర్య న్యూస్ :** స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సదరన్ కేంద్రానికి వచ్చిన దివ్యాంగులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) పరామర్శించారు.



గురువారం ప్రభుత్వ వైద్యశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు దివ్యాంగులు తమ సమస్యలను వివరించారు.వారి సమస్యలపై స్పందించిన తాతయ్య ఏ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. పరిశీలనకు వచ్చిన వైద్యులతో సంప్రదించి వివరణ అడిగి తెలుసుకున్నారు.తగిన ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు

# తప్పక తీసుకోవాలి

**: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ**

**ధర్మవరం ఫిబ్రవరి 13సూర్య న్యూస్** ధర్మవరం గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని దుర్గా నగర్ లో గల అర్బన్ హెల్త్





సెంటర్లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని భుజించాలని, వైద్య చికిత్సలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా పట్టణంలోని లయోలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెస్పాండెంట్ శంకర్ నాయుడు నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ కార్యదర్శి మంజునాథ్ కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు సాయి ప్రసాద్, జగ్గా నాగరాజు, రమేష్ ,రాజు ప్రకాష్, ఏ నేమ్ లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## పిరమిడ్ మాస్టర్ విశ్వేశ్వరరావుకు

# ఘనంగా నివాళులు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి14 సూర్య న్యూస్ :** ఈ నెల 3వతేదీన పరమపదించిన జగ్గయ్యపేట సీనియర్ పిరమిడ్ మాస్టర్ వీరవల్లి విశ్వేశ్వరరావుకు జగ్గయ్యపేటలోని గౌతమ బుద్ధా ధ్యాన



కేంద్రం, బుద్ధ విహార్ లో గురువారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిరమిడ్ మాస్టర్స్ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.బహుముఖ ప్రజ్ఞశాలిగా వివిధ సంస్థలలో విశిష్ట సేవలు అందించారని,ముఖ్యంగా ఆధ్యాత్మిక రంగంలో పిరమిడ్ సొసైటీ మూవ్మెంట్ కి ధ్యాన ప్రచారాలు కొరకు ఎన్నో జిల్లాలలో ప్రచారాలు కొనసాగించరని వారి సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మీసాల బాలాజీ,వీరవల్లి శ్రీనివాసరావు,ధ్యాన కేంద్రం,అధ్యక్షులు రామారావు, కుమారులు,వీరవల్లి గిరి, తమ్ముడు సోమనాథ్ అయ్యప్ప, కుమార్తె స్వప్న , బంధువులు శ్రీరామ్ మూర్తి,,చిన్నం సీతారామకృష్ణ ప్రసాద్, సాంబశివరావు,జ్యోతి,పద్మజ,నకరికంటి తిరుపతి, ఉడత శ్రీనివాసరావు,పొందుగల రాము, ధ్యాన కేంద్రం కమిటీ సభ్యులు, ధ్యానం నేర్చుకున్న శిష్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 24న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్**

భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి ప్రొద్దుటూరు ఏరియా సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు అధ్యక్షుడు ఎం. సుధాకర్ ముఖ్యఅతిథిగా ఏరియా ఉపాధ్యక్షుడు పి శేషారెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశ సందర్భంగా.జిల్లా డిప్యూటీ సెక్రటరీ ఏరియా ప్రధాన కార్యదర్శిపూసల చిన్న ఓబన్న యేసోభ్, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రారంభిస్తామని ప్రకటించటం జరిగిందని , ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టి 8 మాసములు అయినప్పటికీ ఇంతవరకు సంక్షేమ బోర్డు ప్రకటించకపోవడం బాధాకరమన్నారు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 24వ తేది న కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్తంగా చేయ తలపెట్టిన నిరసన కార్యక్రమాల్లో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఆంధ్ర రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సమస్యపై జాతీయ కార్మిక సంఘం పిలుపుమేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును రాష్ట్రాల పరిధిలో నుండి తొలగించి కేంద్ర ప్రభుత్వమే సంక్షేమ బోర్డును నడిపించే విధమైన చర్యలు చేపట్టాలని పెండింగ్ లో ఉన్న 42,000 క్లైములకు నిధులు మంజూరు చేయాలని 50 సంవత్సరాలు




నిండిన కార్మికులకు 6000 పెన్షన్ మంజూరు చెయ్యాలనే తదితర డిమాండ్ల సాధన కోసం మార్చి 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంనకు రాష్ట్రంలోని ఏఐటియుసి కార్మిక సంఘాల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కే.సుబ్బరాయుడు. సహాయ కార్యదర్శి ఎం.కుమార్. ఆనందబాబు .తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### జిల్లా సమగ్రా అభివృద్ధి చెందాలంటే...

## ఉక్కు పరిశ్రమస్థాపనతోనే సాధ్యం

**డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్**

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి వలసలను కరువును నివారించాలని



జిల్లా సమగ్రా అభివృద్ధి చెందాలంటే ఉక్కు పరిశ్రమ స్థాపనతోనే సాధ్యం అని ఎన్డీఏ , కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, శుక్రవారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ని కార్యాలయం లో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించి,ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని గత కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో సెక్షన్ 8(%××%) పొందుపరచి పార్లమెంటు సాక్షిగా ప్రకటించడం జరిగింది. 2014 ఎన్నికల ప్రచారం సందర్భంగా మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని నేటి మన దేశ ప్రధాని నరేంద్ర మోది గారు తిరుపతిలో వెంకన్న సాక్షిగా హామీ ఇవ్వడం జరిగినది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోది సర్కార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తరుణంలో కడప జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్గా పలు రకాల ఉద్యమాలు, ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు.కాబట్టి ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి వెంటనే ఉక్కు పరిశ్రమను నిర్మించి,నిరుద్యోగ యువతీ యువకుల వలసలను నివారించి వారికి ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశం కల్పించి, కడప జిల్లా ప్రజల చిరకాల కళ స్వప్నాన్ని నెరవేర్చాలని, జిల్లా ప్రజల నిరుద్యోగ యువతీ, యువకుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించి, ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబులేసు,మోహన్, ప్రదీప్ పాల్గొన్నారు.

### చిరుత పులి గురించి జాగ్రత్తలు అవగాహన కల్పిస్తున్న

## అటవిశాఖ అధికారులు గోపాలకృష్ణ మహబూబ్ బాషా

**పులివెందుల ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** కడప జిల్లా పులివెందుల నియోజవర్గం పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె, కొత్తపల్లె గ్రామంలో కొద్దిరోజులుగా




ప్రజలను మణికిస్తున్న పులివెందుల, లింగాల సింహాద్రిపురం, మండల లో చిరుతపులి భయం రైతులను ప్రజలను వెంటాడుతుంది, ప్రజలు రైతులు, తమ సొంత పనులు నిమిత్తం కొరకు పొలాల దగ్గరికి వెళ్లాలంటే, ప్రాణాల అర చేతిలో పెట్టుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడింది దీనితో అటవీ శాఖ అధికారులు కంటిమీద కునుకు లేకుండా కొద్ది రోజుల గా మూడు మండలాలను జల్లడ పడుతున్నారు, కానీ అడవి శాఖ అధికారులకు ఇది కచ్చితంగా చిరుత పులి అని ఏ ఆధారం కూడా దొరకడం లేదు, దాని మూలంగా ప్రజలకు చిరుత పులి అంటే ఏమిటి పాటించవలసిన జాగ్రత్తలు, ప్రజలకు వివరిస్తున్నారు.ఈ సందర్భంగా అటవీశాఖ పులివెందుల బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణ లింగాల మండల బీట్ ఆఫీసర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ చిరుత పులి లేత పసుపు పచ్చ నుండి బంగారు వర్ణంలో ఉండి స్పష్టమైన నల్లటి మచ్చలు కలిగి ఉంటుంది. అలాగే చిరుత పులులు మనుషుల వలన భయంతో సాధ్యమైనంతవరకు మనసుల నుంచి తప్పించుకొని తిరుగుతుంది, మరియు చిరుత పులులకు కుక్కలు మేకలు ఇష్టమైన ఆహారం అని గ్రామాల్లో చెత్తకుప్పలు లేకుండా చూడాలని చెత్త కుప్పల వలన కుక్కలు మేకలు పందులు ఆకర్షించబడితాయి అవి తిరిగి చిరుత పులులను ఆకర్షించబడతాయి, ఒకవేళ చిరుత పులి ఎదురుపడితే దానిపైన దాడి చేయకుండా దాని నుంచి పక్కకు తప్పుకోవాలి, అలాగే ఆధారం లేకుండా వచ్చే పుకార్లను ఎవరు కూడా నమ్మవద్దు ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని తెలిపారు, పంట నివారణ కు మీ పొలాల చుట్టూ కరెంటు తీగలు లాగా వద్దు అవి వన్య ప్రాణాలు ప్రాణాలు పోతాయి అట్లు వన్య ప్రాణాలు చనిపోతే అటవీ శాఖ మరియు వన్య ప్రాణ రక్షణ చట్టంలో ప్రకారం మీరు నేరం చేసిన వారు అవుతారు, విద్యుత్ తీగలు పొలాలకు అమర్చడం వల్ల విద్యుత్ చట్టం, 2007 ప్రకారం మీరు నేరస్తులు ఒకవేళ పంట నష్టం గానీ ఆస్తి ప్రాణ నష్టం అడవి జంతువులను కానీ జరిగినచో మీకు దగ్గర్లో ఉన్న అటవీశాఖ అధికారులకు అర్జీ ద్వారా తెలపాలి నష్టం జరిగిన వాటి విలువ వేసి ప్రభుత్వం ద్వారా నష్టపారుని ఇప్పిస్తామని అన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

## మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజా సంక్షేమానికి మొదటి



ప్రాధాన్యతనిస్తూ, నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,'ప్రజల సంక్షేమం అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ముద్రమైన అంశం ప్రభుత్వానికి, ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్య సేవలు అందించడంలో కేటాయించిన నిధులు సానుకూలంగా వినియోగిస్తున్నాం. కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా ఉంది అని తెలిపారు. అలాగే, వైద్య సహాయం, ఆరోగ్య సేవలపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో పాజిటివ్ మార్పులు తీసుకువచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఎప్పటికప్పుడు సహాయ చర్యలు తీసుకుంటామని అని చెప్పారు. CMRF చెక్కులను అందుకున్న ప్రజలు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను అందరికీ చేరవేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనని అభినందించారు.

### సీనియర్ పాత్రికేయులు కమటం వెంకన్నను పరామర్శించిన

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**అశ్వాపురం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** మండల పరిధిలోని మల్లెలముడు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కమటం వెంకన్నను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



పరామర్శించినారు. ఆయన ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగినది ఆ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు స్వగృహం కి వెళ్లి పరామర్శించడం జరిగినది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, మొండికుంట ప్యాక్స్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, సామకూరు వెంకన్న, సంపత్, బచ్చు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### దొంగల ఆటకట్టించేందుకు...

# ఆధునిక సాంకేతికతో పోలీసింగ్

**విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత...నేర నివారణే పోలీసుల ప్రథమ కర్తవ్యం**

**నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వంగా సేకరిస్తాం**

**డిజిటల్ వేలిముద్రలతో నిందితులను సులభంగా కనిపెట్టేస్తాం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** సీఐడీలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరో విభాగం నుండి వచ్చిన 5 ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్స్ ను, 8 మొబైల్ సెక్యూరిటి చెక్ డివైజ్ పరికరాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పరిశీలించారు.ఈ సంధర్భంగా పలు పోలీసు స్టేషన్ పోలీసు అధికారులకు , సిబ్బందికి వాటి వినియోగం పై ఫింగర్ ప్రింట్ పోలీసు అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. ఈ పరికరాల వినియోగం పై అవగాహన కల్పించి అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దొంగల ఆటకట్టించేందుకు, నేరాల కట్టడికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు.ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులు వినియోగించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం తో నేరస్తులు, అనుమానితుల వేలిముద్రలను వేగంగా ఖచ్చితత్వం సేకరిస్తామన్నారు. డిజిటల్ గా వేలిముద్రలను భద్రత పరుస్తామన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో, పగటి వేళల్లో జాతరలు, ఉత్సవాలు, బందోబస్తులలో , అనుమానిత ప్రాంతాలలో, గస్తీ విధులలో అనుమానితులను



ఆరా తీసి , నేరస్తుల ను గుర్తించేందుకు ఈ సాంకేతికతను వినియోగిస్తారన్నారు. నేర పరిశోధనకు అనువుగా లైవ్‌స్కానర్ వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఇది వరకే దొంగతనాలకు పాల్పడిన వారి నేరాల వివరాలు, ఫోటోలు, వేలి ముద్రలు ఇప్పటికే సాఫ్ట్ వేర్‌లో పొందుపర్చారన్నారు. వీరు భవిష్యత్తులో ఎక్కడైనా ఎలాంటి నేరానికి పాల్పడినా వేలిముద్రల సాయంతో వెంటనే దొరికిపోయే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా నేరం జరగగానే కొత్తగా పట్టుబడిన నేరస్థుల వివరాలను, అక్కడ సేకరించిన వేలిముద్రలను ఎప్పటికప్పుడు సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేస్తారన్నారు .ప్రస్తుతం వేల మంది వేలిముద్రల్లో నిందితుల వేలిముద్రలను సరిపోల్చుకోవడం నిముషాల వ్యవధిలోనే పూర్తవుతోందన్నారు. అనుమానితులను ఆరా తీయడంలో , విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులల్లో నేరస్తులు కొత్త పద్ధతుల్లో చోరీలకు పాల్పడుతున్నారన్నారు. నేరాల కట్టడికి ఆధునిక సాంకేతిక విధానం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. నేర నియంత్రణ పై పటిష్ట నిఘా ఉంచి, ప్రజల భద్రతకు భరోస్తా కల్పిస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజో మూర్తి,ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి, పత్తికొండ సిఐ జయన్న, ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు, ఆలూరు సిఐ వెంకటాచలపతి ఉన్నారు.

### జీవో నెంబర్ 117 పై ఎంఈఓలతో

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సుదీర్ఘంగా సమావేశం

**ఉదయగిరి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని కలిగిరి మండల ఎం.ఈ.ఓ ఆఫీస్ ప్రాంగణంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుట కొరకు రాష్ట్ర ప్రభుత్వం,



విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్య వ్యవస్థలో చేపట్టిన మార్పుల గురించి జరిగిన సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని, ప్రజల దగ్గర నుండి అర్జీల ద్వారా వచ్చిన సమస్యల గురించి పరిష్కారము మార్గమును తెలపాలని అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుట కొరకు స్థానిక నాయకులు కూడా విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను విద్యను అభ్యసించే విధముగా కృషి చేయాలని, విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలను అన్వేషించాలని, అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తమ గ్రామం నుండి పాఠశాల మధ్య దూరం ఒక కిలోమీటర్ దాటిన యెడల ఒక్కొక్క విద్యార్థికి రవాణ ఖర్చుల రూపంలో నెలకు 600 రూపాయలను అందించే విధంగా మార్గదర్శకాలను ఏర్పాటు చేశారని, ఇంకా అవసరమైన సదుపాయాలు సమకూరుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలిగిరి మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కలిగిరి తహశీల్దార్ కార్యాలయాన్ని

## ఆకస్మిక తనిఖీ

**పలు అంశాలపై చర్చ..రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపండి**

**ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్**

**ఉదయగిరి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** కలిగిరి తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది విధులు, గురించి అడిగి తెలుసుకున్నారు. ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే అర్జీదారులకు ఒకటి రెండు రోజుల లోపల ధ్రువీకరణ పత్రాలు అందే విధంగా చూడాలని తెలిపారు. అర్జీదారుల పట్ల గౌరవంగా మెలగాలని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వాటి పరిష్కారం మార్గాలు చూపాలని తెలిపారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని,



పరిష్కారం చేయగలిగినవి వెంటనే పరిష్కరించాలని, మిగిలినవి జిల్లా అధికారుల దృష్టిలో ఉంచి, వాటి ప్రక్రియ సరిగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కూడా కాపాడాలన్నారు. కార్యాలయం సిబ్బంది పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, బాధితుల నుండి వివరాలను సేకరించి వాటి పరిష్కారం మార్గం చూపాలని అధికారులను ఆదేశించారు.

## కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి

**కర్నూలు ఫిబ్రవరి 14సూర్య న్యూస్ :** జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని యస్సీ ,యస్టీ, బిసి, మైనార్టీ ,మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది.ఆంధ్రప్రదేశ్ మొదటి దళిత



ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకుని యస్సి, యస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయలక్ష్మి స్థానిక చెక్ పోస్ట్ సర్కిల్ నందు దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయ లక్ష్మి మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరు దామోదరం సంజీవయ్య అని, ఇప్పటి ముఖ్యమంత్రులు దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె అన్నారు. కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ మహిళా ఐక్య వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా మరియు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, షేకున్ బి లు పాల్గొన్నారు.

### కూటమి అభ్యర్థిని గెలిపించాలి అని

## ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

**తాళ్ళపూడి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** ఉమ్మడి గోదావరి జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా అన్నదేవరపేట



గ్రామంలోని సచివాలయం, హై స్కూల్స్, సొసైటీలను కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు మరియు గజ్జరం గ్రామంలోని గ్రామ సచివాలయాల ఉద్యోగులను మరియు హై స్కూల్ ఉద్యోగులను కలిసి వారి ఓటు కూటమి అభ్యర్థికి వేసి గెలిపించవలసినదిగా కోరారు. కూటమి నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన

# బిజెపి ముక్కారూపేష్ రెడ్డి యువసేన

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండల పరిధిలోని కొర్లకుంట లో బిజెపి ఓబులవారిపల్లి మండల అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి జన్మదిన వేడుకున్న పురస్కరించుకొని ముక్కా రూపేష్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కొర్లగుంట గ్రామపంచాయతీలోని బడుగు బలహీన వర్గాలు ప్రజలు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అభిమానులు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ పంచడం జరిగింది అంతేకాకుండా పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రూపేష్ రెడ్డి మాట్లాడుతూ నాపై ఇంత ఆదరణ అభిమానం చూపుతున్న ఓబులవారిపల్లి మండల ప్రజలకు నేను ఎల్లప్పుడూ సర్వదా కృతజ్ఞుడుగా







ఉంటానని నా పుట్టిన రోజు పెళ్లి రోజు ఒకే రోజు రావడం దేవుని ఆశీర్వచనం గా నమ్ముతూ అలాగే ఇన్ని సంవత్సరాలుగా నాపై ప్రేమ అభిమానం చూపుతున్న ముక్కా రూపేష్ రెడ్డి యువ సైన్యం యువకులకు ఇంతగా కార్యక్రమాన్ని రూపకల్పన చేసి నాకు బహుమతిగా ఇచ్చినందుకు ఎల్లప్పుడూ వీరికి కృతజ్ఞుణ్ణిగా ఉంటానని బిజెపి మండల అధ్యక్షుడిగా మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల ఆయన అభిమానులు యువ సైన్యం సైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనాన్ని కాపాడాలని సైకిల్ యాత్ర

**సైకిల్ యాత్ర చేస్తున్న ముత్తు సెల్వన్ అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** పర్యావరణాన్ని రక్షించేందుకు పచ్చదనాన్ని కాపాడటం కోసం ర్యాలీ ఫర్ ఆక్సిజన్ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న తమిళనాడుకు చెందిన ముత్తు సెల్వన్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. ప్రతీ గ్రామంలో మొక్కలు నాటాలని అవగాహన కల్పిస్తూ కల్పించడం అభినందనీయం అన్నారు. ఈ యాత్రలో భాగంగా ఆత్రేయపురం చేరుకున్న సెల్వన్ ను దుశ్శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు సెల్వన్ కు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇతను ఈ సైకిల్ యాత్రలో సుమారు 32200 కిలోమీటర్ల దూరాన్ని 1111 రోజుల్లో ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి గిన్నిస్ బుక్ కోసం బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్ కోసం ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్లు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు చెందిన ముత్త వెల్లస్ తెలిపాడు. మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కోసం సాహస సైకిల్ యాత్ర చేస్తున్న ముత్త వెల్లాస్ ను , టిడిపి యువ నాయకులు బండారు సంజీవ్ అభినందించి ఆర్థిక సాయం అందించారు.



## పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి

**పులివెందుల ఫిబ్రవరి14 సూర్య న్యూస్ :** పులివెందుల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అకస్మిక తనిఖీ చేసి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక ఆహార నాణ్యతను పరిశీలిం చారు. అనంతరం విద్యార్థులను భోజన నాణ్యత పై, సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. కోడిగుడ్డు నాణ్యత పరిమాణంపై విద్యార్థులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా వెంటనే శాసనమండలి సభ్యులు కోడిగుడ్డు బరువును వెయిట్ మిషన్ ద్వారా పరిశీలించారు. 50 గ్రాములు ఉండాల్సిన ఒక్కొక్క కోడిగుడ్డు బరువు 38 నుంచి 40 లోపు ఉండడంతో ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అక్కడే అధికారులతో మాట్లాడి దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని, అలాగే గుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాము చెప్పిన సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.




## డివిఎస్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్

**కావలి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** స్థానిక డి బి ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 14 కాలేజీ ఫౌండేషన్ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు ఈ స్పోర్ట్స్ మీట్స్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండేషన్ డే సందర్భంగా కళాశాలలో బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బ్లడ్ క్యాంప్ కి విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని స్వచ్ఛందంగా విద్యార్థిని విద్యార్థులు బ్లడ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఒత్తిడి మరియు నిరాశను తగ్గించడంలో సహాయపడతాయి. అవి మీ నిర్ణయం తీసుకోవడాన్ని పదును పెట్టగలవు మరియు మీ జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడతాయి. అని ఆటలు ఆడటం సమన్వయాన్ని పెంచుతుంది. అని కళాశాల కరస్పాండెంట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వశిష్ట జూనియర్ కాలేజ్ కరెస్పాండెంట్ సురేందర్ రెడ్డి , మాట్లాడుతూ క్రీడ అనేది శారీరక శ్రమ లేదా ఆట యొక్క ఒక రూపం. తరచుగా పోటీ మరియు క్రీడలకు ఉపయోగించడం, నిర్వహించడం లేదా శారీరక సామర్థ్యం మరియు నైపుణ్యాలను మెరుగుపరచడం అని తెలియజేశారు .డి బి ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మానసికంగా మరియు శారీరకంగా క్రీడల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి రమేష్ బాబు , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు,. కళాశాల ఫిజికల్ డైరెక్టర్. దాసరి శివ సాగర్ కుమార్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ పాలేటి మహేంద్ర బాబు పాల్గొన్నారు.



## ఘనంగా వైసీపీ నేత ఆలూరు సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలు








**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** అనంతపురం వైసిపి నేత ఆలూరు సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు . ఆలూరు సాంబశివరెడ్డి నివాసం నందు పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు అనాధలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉన్న నాయకుడు ఆలూరు సాంబశివరెడ్డి అని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా ఉన్నత పదవులు పొంది సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం జడ్పిటిసి భాస్కర్, సర్పంచ్ ఏ పార్వతి, నరేందర్ రెడ్డి, భయపరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్,లక్ష్మీనారాయణ, ప్రవీణ్ రెడ్డి, విజయ రెడ్డి, నితిన్ రెడ్డి ,వరకూటి కాటమయ్య, తలారి బయన్న, లచ్చి, గంగరాజు,రాజా, సతీష్ , మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాన్వాయ్‌తో బయలుదేరిన చెన్నకేశవరెడ్డి





**పామిడి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి శుక్రవారం గుత్తి సమీపాన ఉన్నటువంటి సుంకలమ్మ దగ్గర నుండి కళ్ళు పట్టణం వరకు ర్యాలీ నిర్వహిస్తున్న సంగతి తెలిసినదే అందులో భాగంగానే పామిడి మండలం నుండి ర్యాలీగా భారీ వాహనాలతో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకే శవరెడ్డి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 వాహనాలలో భారీ ర్యాలీ నిర్వహించి బయలుదేరారు అనంతరం చెన్నకేశవరెడ్డి మా ప్రియతమ నాయకుడు మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాదు నందు వైద్యం చేయించుకుని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త స్వాగతం పలకా లని ఉద్దేశంతోనే ర్యాలీ నిర్వహించామన్నారు ఎందుకంటే గతంలో తమ నాయకుని కోసం పార్టీ కోసం వేలాదిమంది కార్యకర్తలు కష్టం చేసి పార్టీ కోసం పనిచేశారు అలాంటి కార్యకర్తల కోసం మరల మన నాయకుడు నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త కోసం అండి భరోసా కల్పించేందుకు మన నియోజకవర్గంలోనే ఉంటాడు ప్రతి ఒక్క కార్యకర్త అధైనా పడవలసిన అవసరం లేదని తెలియజేశారు ఈ కార్యక్ర మంలో సర్పంచులు నారాయణస్వామి నరసింహ రామ్మోహన్ రెడ్డి జనార్ధన రెడ్డి మైనార్టీ నాయకుడు గౌస్ పీరా రామ చంద్ర సాకే ఓబులేష్ నగేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ లు మండ్ల సుధాకర్ రాజు ఎద్దులపల్లి బాబు, మధు, ఉమేష్, బాలకృష్ణ,బాబు చుక్కల సూరి, తుల్లా భాయ్ , వెంకట గుప్తా, సంతోష్ రెడ్డి, గొర్ల సుంకన్న ,కాసిం,మనోజ్ కుమార్ రెడ్డి, దేవేంద్ర, భయపురెడ్డి,రామ్మోహన్‌రెడ్డి, దేవరాజు,నాలుగో వార్డ్ ఓబులేష్,శివ లాలెప్ప,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్టీ సమష్టి కృషితో.. పేరాబత్తులను గెలిపించాలి

**ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు**



**ఆత్రేయపురం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల సమష్టి కృషితో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యా నందరావు అన్నారు. ఆత్రేయ పురం గ్రామంలో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు వద్దకు వెళ్లి వారి ఓటును ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యతగా వేసేలా చూడాలని ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు బండారు సంజీవ్, మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ముల్లపూడి భాస్కరరావు, ర్యాలీ గ్రామ పెద్దలు మద్దూరి సుబ్బారావు, పేరవరం చిటికెన సత్యనారాయణ, పాలింగి రవిచంద్ర, మర్లపాలెం సర్పంచ్ మెర్ల రాము, మండల గ్రామాల పంచాయితీ సర్పంచులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు వేశారు రంగు మరిచారు

**కనిపించక ప్రమాదాలు..కంట్రోల్ కాని వాహనాలు..!**





**నెల్లూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రధాన రహదారుల్లో ఆర్ అండ్ బి మరియు మున్సిపల్ ఆధ్వర్యంలో అనుసంధానంతో నెల్లూరు జిల్లాలోని ట్రాఫిక్ ని కంట్రోల్ చేసేందుకు మరియు ప్రమాదాల నివారించేందుకు ప్రధాన రహదారుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు.. స్పీడ్ బ్రేకర్లు వేసినా అధికారులు రంగును వేయడం మరిచిపోయారు ఈ క్రమంలో అటుగా వెళ్లే వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.. త్వరగా ఆఫీసులకు వెళ్లేవారు పిల్లల్ని కాలేజీకి తీసుకెళ్లే వాళ్ళు పాదచారులు రోడ్డు దాటుతున్న క్రమంలో స్పీడ్ బ్రేకర్లు కానరాక వాటిపై ఉన్న రంగు కానరాక నేరుగా వచ్చి ప్రమాదాలకు గురవుతున్నాయి .. డ్రైవింగ్ చేసే వాహనదారులకు స్పీడ్ బ్రేకర్ గుర్తించక సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి కిందకు వరుగుతున్నారు.. ప్రధాన రహదారుల్లో మరియు చిన్న చిన్న రహదారుల్లో ప్రమాదాలను నివారించేందుకే స్పీడ్ బ్రేకర్లు వేస్తూ ఉంటారు.. అయితే స్పీడ్ బ్రేకర్ వెచిన అధికారులు మాత్రం వాటిపై వేసే రంగుని మరిచిపోయారు.. రాత్రి సమయంలో ప్రయాణం చేసే వారికి అతివేగంగా వచ్చే వాహనాలు నడిపే వాళ్లకు అడ్డుకట్ట వేస్తూ వస్తాయి.. అయితే ఈ వైట్ రంగు కనపడకపోవడంతో సడన్ బ్రేక్ తో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇకనైనా అధికారులు తక్షణమే విటిపై చర్యలు తీసుకొని ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడతారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## మానవత దృక్పథంతో సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు



**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి గిరిజన తండా ఏరియాలో గత కొద్ది రోజుల నుండి ఏర్పడిన ప్రమాదకరమైన గుంతలతో వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ఉన్న ఈ సమస్యను స్థానిక ఇంచార్జ్ ఆంగోతు చక్రి నాయక్ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి తన సొంత నిధులతో,తానే దగ్గర ఉండి రోడ్డు మరమ్మత్తులు చేశాడు. వారు చేసిన ఈ మంచి పనిని స్థానికులు,వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలసిన ముప్పిడి



**కొవ్వూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** వెలగపూడిలో సెక్రటరియేట్ నందు మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణని గురువారం కొవ్వూరు మున్సిపాలిటీలోని నాలుగు లే ఔట్ ల అభివృద్ధికి మౌలిక సదుపాయలు శానిటేషన్ ,వాటర్ సప్లై కొరకు నిధులను మరియు టిడ్కో గృహాల అభివృద్ధికి మరియు గోదావరి మహా పుష్కరాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రతిపాదనలను తయారుచేసి అందజేశారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూరపని చిన్ని, సూర్యభాస్కర రంజిత్ , మద్దిపాటి సురేష్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## సంచార చికిత్స కార్యక్రమం ను పరిశీలించిన నోడల్ అధికారి డాక్టర్ రఘు

**దేవనకొండ ఫిబ్రవరి 14సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ లో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమం ను నోడల్ అధికారి డాక్టర్ రఘు శుక్రవారం రోజు




పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల లో మారిన ఆహారపు అలవాట్లు,శారీరక శ్రమ లేకపో వడము వంటి కారణాలతో రక్తపోటు,షుగర్ ,క్యాన్సర్ లాంటి మద్యం సేవించడం, పొగాకు ఉత్పత్తుల లాంటివి త్రాగడంతో ధీర్ఘకాలిక వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని తెలిపారు. సంక్రమిత - అసంక్రమిత వ్యాధులపై (ఎన్‌సిడి-సిడి ) అనారోగ్య సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న సర్వే వేగవంతం చేయాలని సామాజిక ఆరోగ్య అధికారులు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ఇంటింటా సర్వే చేసి క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, క్యాన్సర్ లక్షణాలు ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందిస్తే వ్యాధి నివారణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి రోజు సిబ్బంది 40 గృహాలు సందర్శించి అనుమానిత రోగులను గుర్తించి వారిని తదుపరి పరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్,సామాజిక ఆరోగ్య అధికారి మంజూభార్గవి,ఆరోగ్య భోదకురాలు జయలక్ష్మి,సచివాలయ ఆరోగ్య కార్యకర్త వెంకటమ్మ,ఆషా కార్యకర్తలు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ సాధించేంతవరకు పోరాడుదాం

**మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు...ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ**







**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** ఏబిసిడి వర్గీకరణ సాధించేంతవరకు పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదలింగ మాదిగ, చిప్పగిరి మండలం అధ్యక్షుడు జిఎస్ నెట్టికంటయ్య మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కలిసి ఆలూరు నియోజకవర్గం సమస్యలు తెలియజేశారు. ఆలూరులో మాదిగలు అభివృద్ధి, మాదిగలపై జరుగుతున్న దాడులు, కుల వివక్షత, అంటరానితనం, దేవాలయం బహిష్కరణ, తోపాటు మాదిగలు మాదిగ విద్యార్థులు, మాదిగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ముందుగా మందకృష్ణ మాదిగ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ వారితో మాట్లాడుతూ, మాదిగ జాతి అభివృద్ధి కోసం ప్రాణాలైనా అర్పించి, వర్గీకరణ సాధిస్తామని ప్రతి ఒక్కరు ఐకమత్యంతో దండారా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని తెలియజేసినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ పై దృష్టి సాధించే అంశంపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణ చేస్తానని హామీ కూడా ఇచ్చినట్లు మందకృష్ణ మాదిగ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు, చిప్పగిరి మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరూ సద్వినియోగం చేసుకోండి



**పామిడి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** పట్టణంలో వాసవి కళ్యాణమండపం నందు ఆదివారం రేపు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకరానంద వైద్యం బృందం చే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తు న్నందున ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలని లైన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ తిరుపతి నాయుడు తెలిపారు వచ్చే ప్రతి ఒక్కరూ ఏదైనా గుర్తింపు కార్డు ఓటర్ కార్డు గాని ఆధార్ కార్డు గాని రేషన్ కార్డు గాని కచ్చితంగా తీసుకొని వచ్చి ఈ అవకాశాలు అందరూ సద్వినం చేసుకోవాలని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు.

### పుల్వామా దాడి ఘటనలో మృతి చెందిన జవాన్లకు

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట ఫిబ్రవరి 14సూర్య న్యూస్ :** 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద కారుతో ఆత్మాహుతి బాంబు దాడి ఘటనలో




మృతి చెందిన వీర జవానులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు సంతాపం ప్రకటించారు. కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండ పంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవానులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. సైనికులు లేనిదే దేశ సరిహద్దులో రక్షణ లేదని సైనికుల త్యాగాలను సత్యానందరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల పెండింగ్...

## వేతనాలు చెల్లించాలి

**కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు ఏర్పాటు చేయాలి**

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీడి కి వినతిపత్రం**

**దేవనకొండ ఫిబ్రవరి 14సూర్య న్యూస్ :** పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చాకలి. కృష్ణ,మండల



ఉపాధ్యక్షులు సి.బజారి వై.నాగే శ్వరరావు లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల సమితి (బికెఎంయూ) ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై ఏపీడి పక్కిరప్ప మరియు ఏపీవో రాజు నాయక్ లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకు వేతనాలు ఇవ్వడంలో పాలక ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. పని ప్రదేశంలో కనీసం వసతులు కల్పించకపోవడం వల్ల ఉపాధి కూలీలు పనులకు వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి, 500 రూపాయలు కనీస వేతనం చెల్లించాలన్నారు. గ్రామాలలో వలసల నివారణకు ఉపాధి హామీ పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకునే పేద మధ్యతరగతి కుటుంబాలకు చాలీచాలని వేతనాలు ఉండటంవల్ల తమ పిల్ల పాపలతో సుదూర ప్రాంతాలకు వలసలకు వెళ్లే దుస్థితి దాపురించిందన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచి, 500 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించిన ఉపాధి కూలీకి 5 లక్షల రూపాయలు ఎక్స్రేసియా చెల్లించాలన్నారు. ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు సకాలంలో మంజూరు చేయాలని లేని పక్షంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు భాస్కర్, నరేష్, శంకర్, రఫీ, కోదండ, దేవిడ్, శ్రీనివాసులు, కోదండ రాముడు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం నారా చంద్రబాబు నాయుడు

## పర్యటనకు అంతా సిద్ధం

**నెల్లూరు క్రైమ్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కందుకూరులో సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటన పురస్కరించుకొని అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన అనంతరం







స్వయంగా ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్, ఐపీఎస్ జిల్లా లో రేపు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు పర్యటించ నున్న సందర్భంగా కందుకూ రులో ఎస్వీఎస్ కళ్యాణమం డపం నందు పోలీసు అధి కారులు, సిబ్బందికి పూర్తి స్థాయి బందోబస్త్ ను మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా వివరిస్తు బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా యస్.పి. కృష్ణ కాంత్ .1060 మంది పైగా పోలీస్ సిబ్బందితో పకడ్బందీగా కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు..అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్ లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా వుండాలి అని తెలిపారు.ఎవరైనా గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయి హెచ్చరించారు. వి వి ఐ పి కాన్వాయ్, కంటిన్ జెంట్ ప్లాన్ తో పాటు బందోబస్త్ కూర్పు చేసి, ప్రధానంగా ట్రాఫిక్ కాంపోనెంట్ తో పాటు అన్ని సెక్టార్ లు మరియు రూట్, రూఫ్ టాప్ బందోబస్త్ లు పటిష్టం చేయడం జరిగింది అని చెప్పారు.కల్వర్ట్ చెకింగ్, బాంబ్ మరియు డాగ్ స్క్వాడ్ లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్.ఒ.పి., కూంబింగ్ లు క్షుణ్ణంగా నిర్వహించాలని, వ్యతిరేఖ దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని, వి.వి.ఐ.పి. లు బస చేసే ప్రదేశాలను వంద శాతం స్టైరైల్ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ సమస్య లేకుండా, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలాచూడాలి.ప్రతిఒక్కరూ మాన్ ప్యాక్ ను గమనిస్తూ ఉండాలి.అందరికీ వసతి, భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.డీ బ్రీఫింగ్ అయ్యేంత వరకు విధులలోనే ఉండాలి. అందరు అప్రమత్తంగా ఉండి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచనలు చేశారు .ప్రతి బందోబస్తును కొత్తగా చేస్తున్నామనే ఉద్దేశంతో జాగ్రత్తగా ఉండాలని చూసించారు.ప్రధాన కూడళ్ళలో బ్యారికేట్స్ ఏర్పాటు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్న అన్నీ ప్రదేశాలలో పూర్తి స్థాయి కాన్వాయి ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా యస్.పి. ఈ బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా యస్.పి. తో పాటు అడిషనల్ యస్.పి ముని రాజ, యస్.బి., టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు ఏ ఆర్ హెచ్ జి డి.యస్.పి. లు, ఇన్స్పెక్టర్ లు, ట్రాఫిక్, ఆర్ ఐ సబ్ ఇన్స్పెక్టర్స్, డాగ్ స్క్వాడ్ స్క్వాడ్స బీడీ టీమ్స్, స్పెషల్ పార్టీలు, హెూం గార్డ్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుంది

**రాజకీయ కక్ష తోనే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు**

**అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నీరుగా గారుస్తున్నారు : ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని రాజ్యాంగ నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులు రాజకీయ తొత్తులుగా తయారయ్యారని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆరోపించారు. శుక్రవారం చిప్పగిరిలో ఎమ్మెల్యే నివాస గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం కక్షతోనే ఎప్పుడో రెండు సంవత్సరాలు క్రితం జరిగిన ఘటనకు బాధ్యులుగా చేసి ఉదేశ్యపూర్వకంగానే వల్లభనేని వంశీని అరెస్ట్ చేయించారని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అధికారులు అమలు చేయకుండా నీరుగా అరుస్తూ,. కేవలం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు.వీళ్ళు పరిపాలన చేయడానికి రాలేదు. కేవలం లోకేష్ పాదయాత్ర లో ఎవరు పేర్లు తమ రెడ్ బుక్ లో రాసుకున్నాడో వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారన్నారు. ఇది ఇప్పటితో ఆగదని వైసిపి నాయకులు ప్రభుత్వంపై ఎవరైతే విమర్శలు చేస్తున్నారో వారిని టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టుల ద్వారా అరెస్టులు పర్వం సాగిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను పక్కదారి




పట్టించడానికి ఏదో ఒక సంఘటన తెరమీదకు తెస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే మా దగ్గర బడ్జెట్ లేదని మాయ మాటలు ప్రజలకు చెప్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అప్పులు ఎక్కువగా చేశారని తప్పుడు మాటలు ప్రజలకు చెప్పి ప్రజలను మోసగిస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి కూడా మేము ప్రజలతో ఎన్నుకోబడలేమని కేవలం టాంపరింగ్ జరిగినందువలనే మేము అధికారంలోకి వచ్చామని వారికి కూడా తెలుసునన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చినందున, వాటిని అమలు చేయలేక వైసీపీ నాయకులను టార్గెట్ చేస్తూ వారిని ఏదో రకంగా మభ్యపెట్టి అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. అక్రమ అరెస్టులపై ఉన్న శ్రద్ధ పరిపాలనపై లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇలా నాయకులను భయపెట్టి కాలం వెలబుచ్చుతున్నారన్నారు. అధికారులు కూడా వారి మాటలు విని ఇలా అక్రమ మార్గంలో అక్రమ అరెస్టులు చేయకూడదన్నారు. ఎల్లకాలం వారు అధికారంలో ఉండరన్నారు. ఇది తెలుసుకొని అధికారులు రాజ్యాంగాన్ని అమలు చేయడం మంచిదన్నారు. ఇకనైనా ఇలాంటి అక్రమ అరెస్టులు విడిచిపెట్టి ప్రజలకు ఏది కావాలో ముఖ్యంగా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. అందుకు దేవుడు కూడా మీకు సద్బుద్ధి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఇలాగే చేస్తే మొదటి జగన్ను చూశారు రెండో జగన్ని చూడాల్సి ఉంటుంది అది త్వరలో రాబోతుందన్నారు.

### ర్యాస్ డ్రైవింగ్ చేసే వారెవరైనా వారితో కలిసి

## ప్రయాణం చేయెుద్దండని హెచ్చరిక

**ఉరవకొండలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.వి. రాజబాబు**

**గుంతకల్లు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** మీ సమీప బంధువైనా, మిత్రుడైనా, మీ కుటుంబ సభ్యులైనా ర్యాస్ డ్రైవింగ్ చేసే వారితో కలిసి వారి వాహనంలో ప్రయాణం చేయొద్దని




గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం వెంకట రాజబాబు ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని మైయిన్ రోడ్డులో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం వెంకట రాజాబాబు ఉరవకొండ సబ్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవిఐ ఎన్.వి.రాజబాబు మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. రోడ్డు భద్రత, చట్టాలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. డ్రైవర్ జాగ్రత్తతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదం జరిగితే ఏమీ తెలియని అమాయకులు అనవసరంగా బలి కావాల్సి వస్తుందన్నారు. ఆటో డ్రైవర్లు కెపాసిటీ కి మించి ఎక్కువమంది ప్యాసింజర్స్ ఎక్కించుకొని ప్రయాణం చేసే సమయంలో ప్రమాదాలు జరిగి మన కళ్ళ ఎదురుగా ఎంతోమంది చనిపోయిన సంఘటనలు చూస్తూనే ఉన్నాము. బైక్ మీద అజాగ్రతగా డ్రైవింగ్ చేయడం, తాగి డ్రైవ్ చెయ్యడం, ర్యాస్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ వెళ్లి ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువ శాతం ఎలిమెంట్ లేని కారణంగానే చనిపోయారని గుర్తు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, వాహనాలకు ఇన్సూరెన్స్ లేకుండా ప్రయాణ చేసే సమయంలో ప్రమాదం జరిగే వారు మరణిస్తే కనీసం ఇన్సూరెన్స్ అయినా వాళ్ల కుటుంబానికి వచ్చే అవకాశం లేదని తెలిపారు. కారు డ్రైవింగ్ చేసే సమయంలో సీటు బెల్ట్ లేకుండా ప్రయాణం చేయడం చాలా ప్రమాదకరం. ఏదైనా ప్రమాదం జరిగితే కారు డోర్లు ఓపెనై కారులో ప్రయాణించే వాళ్లు కిందపడి ప్రమాదం జరగకుండా రక్షణగా సీట్ బెల్ట్ ఉంటుందని అన్నారు. ఎసై జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ వాహన చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు, ప్రజలు, ఆర్టీవో కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

**డీఆర్డీవో మధుసూదన్ రాజు**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** ప్రస్తుత వేసవిలో నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరందించాలని డీఆర్ డీవో మధుసూదన్ రావు అన్నా రు. బయ్యారం మండలంలోని చర్లప ల్లి, ఇర్సులాపురం, కోటగడ్డ, కొత్తపేట, సంతులల్ పోడు, గ్రామ పంచా యతీల్లోని నర్సరీలను శుక్రవారం పరిశీలించిన అయన పలు సూచనలు చేశారు.మొలకలు రాని బ్యాగ్‌లలో మళ్లీ గింజలు నాటాల న్నారు. ఎదుగుతున్న మొక్కలను కాపాడేం దుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.





షెడ్ నెట్ త్వరగా వెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో నరేష్,టిఏ శేఖర్, రమేష్, హాఫిజ్,మంజుల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

### వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు వెంకటరామి రెడ్డి

## పార్థివ దేహానికి నివాళులర్పించిన చరణ్ రెడ్డి

**గోరంట్ల ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** మండల పరిధిలోని కొండ్రెడ్డిపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి శుక్రవారం తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త



ఉషాశ్రీచరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి కొండ్రెడ్డిపల్లి గ్రామంకు మండల నాయకులతో పాటు చేరుకుని వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ వెంకటరామి రెడ్డి పార్టీ కోసం ఎంతో కృషి చేశారు,అయన మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్యాచణతో అభివృద్ధి ప్రణాళికల అమలు

**ఆకాంక్షిత బ్లాకుల్లో విద్య, వైద్యం, పోషణపై ప్రత్యేక దృష్టి**

**వంద శాతం ఫలితాలు సాధించే దిశగా అధికారుల కృషి...క్షేత్రస్థాయిలో కలెక్టర్ డా. లక్ష్మీశ విస్తృత తనిఖీలు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయని. ఇదే స్ఫూర్తితో సమగ్రాభివృద్ధిలో ఈ రెండు బ్లాక్‌లను ముందంజలో నిలిచేలా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షిత బ్లాక్ అయిన పెనుగంచిప్రోలులో క్షేత్రస్థాయిలో పర్యటించి, వివిధ సూచికల్లో ప్రగతికి అమలుచేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. పోషణకు సంబంధించి క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలు, వాటి అమలుతీరును పరిశీలించడంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించి పూర్వ ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల శారీరక, మానసిక ఆరోగ్య వికాసానికి అందుబాటులో ఉన్న వసతులు, ఇంకా అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వైద్య ఆరోగ్య రంగంలో సూచికల్లో ప్రగతికి సంబంధించి ఆరోగ్య కార్యకర్తల ద్వారా చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వే (ఎన్‌సీడీ 3.0)లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ముందస్తు పరీక్షలు ఆరోగ్య భద్రతకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చుతాయనే విషయాన్ని ప్రజలకు వివరించారు. సందేహించకుండా, నిర్లక్ష్యం చేయకుండా, ఆలస్యం లేకుండా చేయించుకునే పరీక్షలతో ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై దృష్టి: ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో, విద్యా హక్కు చట్టం అమలు ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలనే నిబద్ధతతో ప్రధానంగా ఆకాంక్షిత బ్లాకుల్లో ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై అధికార యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టిసారించింది.



ఇందులో భాగంగా మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 79 మంది ఉపాధ్యాయులకు కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు, శుక్రవారం నిర్వహించిన సహిత విద్య శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులను గుర్తించడం, సైన్ లాంగ్వేజ్, బ్రెయిలీ లిపి, విద్యా హక్కు చట్టం-11 సూచికలు, అందుబాటులో ఉన్న ఉపకారవేతనాలుతదితరాలపైఉపాధ్యాయులకు అవగాహన కల్పించగా, కలెక్టర్ లక్ష్మీశ శిక్షణ పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు సమాన విద్యావకాశాలు అందించినప్పుడే వారి సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్జనలో ఉన్న అవరోధాలను తొలగించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. పదో తరగతి విద్యార్థులతో కూడా కలెక్టర్ ముచ్చటించి, త్వరలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వారి సన్నద్ధతను పరిశీలించారు. ప్రస్తుత సమయం చాలా కీలకమని.. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.రూ.



300 దినసరి వేతనం ఉపాధి హామీ కూలీల హక్కుజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో చేపట్టాల్సిన పనులపైనా కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఉపాధి హామీ కూలీలతో ఆయన ముచ్చటించారు. పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. నీటి వనరు, ఆయకట్టు, పంపింగ్ హెడ్, పంపు సెట్లు, పంపు హౌస్ తదితర వివరాలను పరిశీలించారు.క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, పెనుగంచిప్రోలు బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, డ్వామా పీడీ ఎ.రాము, పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, తహసీల్దార్ శాంతిలక్ష్మి, ఇతర మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రెడ్ ఫ్లస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షేక్షావలి

# జన్మదిన వేడుకలు

**గుత్తి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** పట్టణంలో రెడ్ ఫ్లస్ సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షేక్షావలి జన్మదిన సందర్భంగా రామానుజన్ హై స్కూల్ లో చెట్లు నాటే కార్యక్రమం.



సయ్యద్ షేక్షావలి మాట్లాడుతూ పర్యావరణం కాపాడుకోవడంలో చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో 100 మొక్కలు నాటి మహావృక్షాలు చేయాలని, ఒక మొక్క మహావృక్షమై తన జీవితకాలంలో 50 లక్షల విలువ చేసే ఆక్సిజన్ ని ఇస్తుందని, ప్రతిరోజు 400 లీటర్ల నీటి ఆవిరిని గాలిలో వదులుతుందని, మూడు కోట్ల 50 లక్షల మంది జీవరాసులకు ప్రాణవాయువులను ఇస్తుందని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామానుజన్ హై స్కూల్ చైర్మన్ పోతుల జయరాం,కృష్ణయ్య, రెడ్ ఫ్లస్ సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షేక్షావలి సభ్యులు ఖాజా మైనుద్దీన్, హరికృష్ణ, రామకృష్ణ, సాయి, మనోజ్, సోము,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణను అందించడమే పోషణ్ బి-పడాయి బి లక్ష్యం -సూపర్వైజర్ సుహాసిని

### అంగన్వాడీ విస్తృత సేవలు పై అవగాహన సదస్సు

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** పిల్లలుకు సంపూర్ణ పోషణను అందించడమే పోషణ్ బి పడాయి బి లక్ష్యం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని అన్నారు. గురువారం



సూపర్వైజర్ సుహాసిని ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండలంలోని అంగన్వాడీ కార్యక ర్తలకు పోషణ్ బి పడాయి బి పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక ఎదుగుదల ఎంతముఖ్యమో మానసిక అభివృద్ధి కూడా అంతే ముఖ్యమన్నారు.పోషణ అభయాన్ ద్వారా విద్యార్థులకు చక్కటి పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించడం ద్వారా వారి మానసిక అభివృద్ధి చెందుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్ యొక్క సామర్థ్యాలను పెంపొందించేలా శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు.పిల్లల యొక్క పునాది అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి దోహదపడుతుందని తెలియజేశారు 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకి ఆదర్శల అనే కార్యక్రమంలో భాగంగా పోషణ మరియు విద్యను ప్రీస్కూల్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అలాగే 7నెలలు నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు నవచేతన కార్యక్రమం ద్వారా పోషణ ను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను,అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మంగమ్మ, మహేశ్వరి, నరసమ్మ, బయమ్మ, యల్లమ్మ,ఉషారాణి, శోభ, శోభారాణి, కిరణ్మయి,సబీనా అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు ఇరుక్కుని... భవిష్యత్తు పాడు చేసుకోవద్దు

### సీఐ శేఖర్ బాబు

**రావులపాలెం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** అత్యాశకు పోయి చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ జైలు పాలు కావద్దని రావులపాలెం సీఐ శేఖర్ బాబు విద్యార్థులకు




సూచించారు. శుక్రవారం రావుల పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ యు రమేష్ బాబు అధ్యక్షత నిర్వహించగా, సిఐ శేఖర్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురువుల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. తల్లితండ్రులకు చెడ్డపేరు తెచ్చే పనులు చేయకుండా మీ భవిష్యత్తుకు మీరే పునాది వేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. చట్టాలకు విరుద్ధంగా వ్యసనాలకు బానిసలై చెడ్డదారి పడితే పలు కేసులలో ఇరుక్కుని జైలు పాలవుతారని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంటి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## విధుల పట్ల సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



ముత్తలూరు సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శివారెడ్డి

**రుద్రవరం డిసెంబర్ 14 సూర్య న్యూస్** సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శివారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని నరసాపురం, ముత్తలూరు రుద్రవరం 1,2,3, సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. హౌస్ ఓల్డ్ జియో టాకింగ్, మిస్సింగ్ డేటా, ఎమ్మెస్ ఎం ఈ, చిల్డ్రన్ ఆధార్ సర్వే, ఈశ్వరం సర్వేలు 100% పూర్తి చేయాలన్నారు. సచివాలయాలకు సంబంధించిన హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ సచివాలయం సంబందించిన రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ఉదయం 10 గంటలకే బయోమెట్రిక్ హాజర వెయ్యాలన్నారు. ఆయన వెంట మండల పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, సిబ్బంది ఉన్నారు.

## డోన్ డివిజన్ ఉపవిద్య శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వెంకటరామిరెడ్డి




**డోన్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** కోయిలకుంట్ల మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకట్రామిరెడ్డి శుక్రవారం డోన్ డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయనను డోన్ మండల ఆధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మండలం విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ఉప విద్యాశాఖ అధికారి రామ నర్సప్ప, పాతపేట హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి,నెహ్రూ నగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, యుటిఎఫ్ నాయకులు ఎన్.ఎస్.బాబు, మాణిక్యం శెట్టి, లక్ష్మీనాయక్, బివై సుబ్బా రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# దామోదర సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

### పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహెూన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య

### దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** పేద దళిత వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహెూన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్ బాబు, కాసన్న, రమేష్ నాయక్, బాల నాగన్న, మురళి దళిత సంఘాల నాయకులు కొమ్ము పాలెం శ్రీనివాస్, సతీష్ కుమార్, దండు వీరయ్య, చిటికెల సలోమి, సఫాయి కర్మచార కమిటీ సభ్యులు చెన్నమ్మ, మహేశ్వరమ్మ, రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు. కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆరోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి




గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని కలెక్టర్ వివరించారు. కార్మిక శాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. నీతి, నిజాయితీ, స్వశక్తితో ఉన్నత పదవులను అధిరోహించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ప్రజల్లో నిలిచారన్నారు దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉండి దేశ భవిష్యత్తు కోసం కీలకపాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో సేకరించిన భూములు పేద రైతుల సాగు కోసం మాత్రమే ఇచ్చామని క్రయవిక్రయాలు జరుపుకునేందుకు అవకాశం లేదని ఈ విషయం ప్రజల్లోకి వెళ్లే చూడాలని సంఘాల నాయకులను కలెక్టర్ కోరారు. కుల ధృవీకరణ రద్దు అంశంపై చట్ట పరంగా అనేక చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య గురించి అనే విషయాలు వెల్లడించి భావితరానికి గుర్తు చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాలను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను వివరించారు

### ఏబీవీపీ ఆధ్వర్యంలో అమరులైన

# జవాన్లకు నివాళులు



**డోన్ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సైనికుల వీరమరణానికి డోన్ పట్టణంలోని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ డోన్ శాఖ ఆధ్వర్యంలో పాతపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ నుండి పాత బస్టాండ్ సర్కిల్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జగదీష్,దేవరాజ్, విజయ్ ఆచారి,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వైసీపీ మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి


# పుట్టినరోజు వేడుకలు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామంలో ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను



సాయి కిషోర్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వైసిపి ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి గజమాల సాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు కార్యకర్తలు అభిమానులు యూత్ ఏర్పాటుచేసిన కేకులని కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు అనంతరం పుట్టినరోజు వేడుకను ఉద్దేశించి సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో అభిమానంతో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకి సాయి కిషోర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో రోహిత్ కుమార్ రెడ్డి, డిఆర్యుసిసి మెంబర్ భరత్ కుమార్ రెడ్డి, తల్లా శ్రీనివాసులు, రెడ్డయ్య, పేరయ్య, మౌలా,ఎర్రబాపు, నరసింహారెడ్డి, వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో 19 నుంచి ఆర్జిత సేవల నిలుపుదల




**శ్రీశైలం(దేవస్థానం )ఫిబ్రవరి 14సూర్య న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవా లను పురస్కరిం చుకుని ఈ నెల 19 నుంచి మార్చి 1వ తేదీ వరకు శ్రీశైల క్షేత్రంలోని ఉభయ దేవాల యాల్లో ఆర్జిత సేవలను నిలుపుదల చేసినట్లు దేవస్థాన అధికారులు పేర్కొన్నారు. భక్తులం దరికీ దర్శనం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తామన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివమాలధారణ చేసిన భక్తులకు జ్యోతిర్ముడి కలిగి ఉంటే ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు నిర్దిష్ట వేళల్లో మాత్రమే స్వామివారి స్పర్శదర్శనం కల్పిస్తారు.

### ఏడు నెలల మా అభివృద్ధి చూసి...

# ఓటు వేయండి : ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు ఫిబ్రవరి14 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా రంగాపురం ఎంపీపీ స్కూల్ (మెయిన్)లో రంగాపురం ఎన్డీఏ నాయకులు ఆధ్వర్యంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత 7 నెలలుగా చేసిన అభివృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర%శే%కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవాల్సినదిగా పట్టుభద్రుల ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీయే నాయకులు, బిక్కవోలు మండల ఎన్డీయే నాయకులు, రంగాపురం గ్రామ ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదు తులాభార కార్యక్రమాలు

**దేవరపల్లి ఫిబ్రవరి14 సూర్య న్యూస్** బాల దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం నాడు ఐదు తులాభార కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి తెలంగాణ రాష్ట్రం భూపాల్ పల్లి



గ్రామ వాస్తవ్యులు కుంకుల్ల జై గణేష్ కుమార్ మహాలక్ష్మి దంపతుల కుమార్తెకు హేమాన్య కు బాల దుర్గమ్మ ఆలయంలో పట్టిక బెల్లంతో తులాభారం నిర్వహించారు అదే విధముగా కొవ్వూరుపాడు గ్రామస్తులు రావూరి మహేష్ శ్వాతి దంపుతుల కుమారుడు రేవంత్ కు బాల దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పటిక బెల్లం తో తులాభారం వేసి మొక్కులు తీర్చుకున్నారు అదేవిధంగా గోపాలపురం మండలం కరిచర్ల గుడెం గ్రామ వాస్తవ్యులు నేల వెంకన్న బాబు దివ్య దంపతుల కుమార్తె జై త్రి భిక్ష రమకు బాలదుర్గమ్మ ఆలయంలోచిల్లర నాణాలతో మరియు పటికి బెల్లం తో తులాభారం నిర్వహించారు అదేవిధంగా ఆలయంలో ప్రసాదం చేయించి భక్తులుకు అందజేసిన కరి చర్ల గూడెం వాస్తవ్యులు బోగిశెట్టి ఏసురత్నం సూర్య కుమారి దంపతులను అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి అని వారన్నారు దుర్గమ్మకు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి పటిక బెల్లంతో తులాబారం నిర్వహించిమొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ, కామిశెట్టి దుర్గారావు, పిన్నమనేని వెంకటకృష్ణ,గరపాటి అప్పారావు, కామిశెట్టి దుర్గారావు, కాంతి మంగ కామిశెట్టి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ సంత మార్కెట్ లోని వ్యాపారులకు ప్రసాదాలు పెన్నులు

# పంపిణీ చేసిన తలారి పరశురాముడు

**గుంతకల్లు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట సంవత్సర కాలం పూర్తి అయినందున శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ 2 సం పూర్తయిన సందర్భంగా అన్నదానమున సేవకు ప్రతిరోజు కాయగూరలు ఉచితంగా ఇస్తున్న సంత మార్కెట్లోని చిరు కాయగూరల వ్యాపారస్తులకు కాయగూరల మండి అంగడిండ్ల వారికి స్వామి అమ్మవార్ల ప్రసాదము ఆలయ వ్యవస్థాపకులు తలారి పరశురాముడు చేతులు మీదుగా ప్రసాదాలు అందరికీ అందివ్వడం జరిగినది. అనంతరం తలారి పరశురాముడు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానం కోటి ఆవులను దానం చేసిన పుణ్యం అన్నారు.మానవతా





దృక్పథంతో దైవ పుణ్య కార్యానికి ప్రతిరోజు నిత్యం కాయగూరలు అందించచడం వారి గొప్ప మనసుకు నిదర్శనం సమాజసేవ కావలసింది సంపద కాదు ఉదార హృదయం ఉన్న దానిలో కొంత తోటి వారికి సహాయ పడవోయ్ అన్నదానికి ప్రత్యక్ష నిదర్శనం సంత మార్కెట్లోని మంచి మనసున్న మానవతా మూర్తులకు వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే ప్రతినిత్యం స్వామి అమ్మ వారి సేవకు ముందు ఉండాలని కోరుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఉంటాయని మనసారా ప్రార్థిస్తూ ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ,మురళీ, ఇబ్రహీం, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్య



# తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది

**హెల్మెట్ ప్రతీ ఒక్కరూ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి**

**అనంతపురం జిల్లా ఎస్పీపి.జగదీష్**

**అనంతపురం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** హెల్మెట్ ధరింపుపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆధ్వర్యంలో అనంతపురంలో భారీ బైకు



ర్యాలీ నిర్వహించారు.జిల్లాలో సుమారు 500 కిలో మీటర్ల దాకా జాతీయ రహదారులు ఉన్నాయి. ఇదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 300 మంది దాకా చనిపోయారు. 250 నుండీ 280 మంది దాకా గాయాలపాలయ్యారు. ఇందులో 50 శాతం టూవీలర్ రోడ్డు ప్రమాదాలు ఉన్నాయి.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళు న్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలో భారు బైకు ర్యాలీ జరిగింది. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది హెల్మెట్లు ధరించి జిల్లా పోలీస్ కార్యాలయం ముఖద్వారం నుండీ అంబేద్కర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్ , సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ మీదుగా తిరిగి అదే రహదారులపై డిపిఓకు చేరుకున్నారు.

## అంగన్వాడి సమస్యలపై 17న ఆందోళనలు..
# జయప్రదం చేయాలి

**పుట్టపర్తి :** అంగన్వాడి కార్యకర్తల సమస్యలను తీర్చాలని ఈనెల 17న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాల ముందు నిరసన, ధర్నా కార్యక్రమాలు విజయవంతం చేయాలని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ పిలుపునిచ్చారు. అంగ న్వాడీలకు వేతనాలు పెంచి గ్రాట్యూటి అమలుచెయ్యాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ఫిబ్రవరి 17న ప్రాజెక్టు ఆఫీసుల వద్ద చేపట్టి ధర్నాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం లో శుక్రవారం విలేకరులతో మాట్లా డుతూ మన రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని. గత ప్రభుత్వంలో అంగన్వాడీలకు వేతనాలు పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జూలై లో వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు ఏడు నెలలు దాటుతున్న సమస్యలపై చర్చించే వారే లేరని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యూటి అమలుకు కేంద్రంలో బిజేపి ప్రభుత్వం మీద ఎలాంటి ఒత్తిడి పెట్టడం లేదన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/- లు ఇచ్చి, గ్రాట్యూటీ అమలు చెయ్యాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్థిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చెయ్యాలన్నారు. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేసి, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20 వేలు ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సమ్మె కాలంలో చనిపోయిన వారందరికీ న్యాయం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు వెంటనే చెల్లించి, అన్నియాపులను కలిపి ఒకేయాప్ గా మార్పుచేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని మెనూచార్జీలు పెంచి ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న ప్రాజెక్టు కార్యాలయాల వద్ద జరిగే నిరసనలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు సుజాత ప్రధాన కార్యదర్శి నాగమణి, సిఐటియు మండల కన్వీనర్లు బ్యాల్లా అంజి, ముత్యాలు పాల్గొన్నారు.

## శ్రీసత్య సాయి బాబా 100 జయంతి ఉత్సవాలు...
# ఘనంగా నిర్వహించడానికి ప్రణాళికలు చేపట్టాలి


**ప్రతి 15 రోజులకు ఒకసారి బాబా ఉత్సవాలపై ట్రస్ట్ సభ్యులతో కలిసి, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది : జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** శ్రీసత్య సాయి బాబా నవంబర్ నెల 2025 జరిగే 100 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి అందుకు ఆయా శాఖ అధికారులు సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా జా యింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరే ట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాబోయే శ్రీ సత్య సాయి బాబా 100 జయంతి ఉత్సవాలపై ముందస్తు ఏర్పాట్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసత్య సాయి ట్రస్ట్ సంబంధించిన అధికారులు రోమల్, చలం, డీఎఫ్ఓ చక్రపాణి, ఎస్పీడీసీఎల్ సూపర్డెంట్ ఇంజనీర్ సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిపిఓ, డి.ఎస్.పి, ఆర్డిఓ ఆధ్వర్యంలో పార్కింగ్ స్థల పరిశీలన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు, టూరిజం ఆధ్వర్యంలో బాబా పుట్టిన స్థలం, బాబా తల్లి ఉన్న ప్రాంతాలను గుర్తించి సుంద్రీకరణ పనులు చేపట్టటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనితెలిపారు.విమానాశ్రయము, ఆర్టిసి బస్టాండు, చిత్రావతి నది సుంద్రీకరణ పనులు, మొబైల్ టాయిలెట్స్, రవాణా సేవలు, సురక్షితమైన తాగునీరు, తాత్కాలిక బస్ స్టేషన్లు, తాత్కాలిక వసతికి సంబంధించిన, మొదలైనవి మీరు చేపట్టబోయే పనులకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెస్టిగేటు, సబ్ స్టేషన్, పెట్రోల్ బంకునుండి వై జంక్షన్ వరకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, నవంబర్ మాసంలో, ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఉత్సవాలు జరిగే సమయంలో ప్రజలకు అవసరమైన త్రాగునీటి ఎంత అవసరమో 30 ట్యాంకర్లు అవసరమా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తిప్రదాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** ఆదర్శ ప్రాయులు, స్ఫూర్తిప్రదాత, మార్గదర్శి దామోదరం సంజీవయ్య అని జిల్లా












కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కీ.శే.దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా నంద్యాల చెక్ పోస్ట్ కూడలి వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారన్నారు.. సమాజానికి స్ఫూర్తిప్రదాత అయిన దామోదరం సంజీవయ్య గారు కర్నూలు జిల్లా, పెద్దపాడు గ్రామంలో 1921వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జన్మించడం జరిగిందన్నారు. కుల,మత,వర్గాలకు అతీతంగా దామోదరం సంజీవయ్య గారు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయులు, మార్గదర్శి అని కలెక్టర్ పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు.. వారు పుట్టిన 3 రోజులకే తండ్రిని కోల్పోయి మేనమామ దగ్గర ఉండి చదువుకున్నారని, అప్పట్లో ఎలాంటి వసతులు లేనప్పటికీ ఉన్నత విద్య అభ్యసించారని కలెక్టర్ పేర్కొన్నారు.1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు మంత్రిగా, 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు మంత్రిగా ఉన్నారన్నారు.. పెద్దపాడు గ్రామంలో జన్మించిన ఒక వ్యక్తి ఎంతో కష్టపడి చదివి రెండు సార్లు మంత్రి అయ్యారంటే, ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని, పేదవారికి సాయం చేసే స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కార్మిక శాఖా మంత్రిగా పని చేసే సమయంలో బోనస్ లను ప్రకటించారని, వృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా ప్రవేశపెట్టారని కలెక్టర్ తెలిపారు..వివిధ సంఘాల నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి సాధనకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య పెద్దపాడు గ్రామంలో జన్మించి మన జిల్లాకి చెదరని ముద్ర వేశారన్నారు. గాజులదిన్నె ప్రాజెక్ట్ కు సంజీవయ్య గారు శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు వల్ల మన జిల్లాకు త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేదన్నారు. సంజీవయ్య గారు ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు పింఛన్లను కూడా అమలులోకి తీసుకొని వచ్చారని, భూమిలేని వారికి ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు కేటాయించారన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా ఉంటూ హైదరాబాదులో %+ఎవీజ% కి, %దీఎజూ% కంపెనీకి పునాదులు వేసింది కూడా దామోదర్ సంజీవయ్య గారే అన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల కొరకు ఎంతో పాటుపడ్డారన్నారు.. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు లకు పెద్దపీట వేస్తామని ఎంపీ పేర్కొన్నారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు మన కర్నూలు జిల్లా వాసి అవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.వారు నీతి, నిజాయితీకి మారు పేరు అన్నారు.రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రిగా పని చేయడంతో పాటు , అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన మొదటి దళిత నాయకుడు అన్నారు.. అదే విధంగా కేంద్ర మంత్రి గా కూడా పని చేశారన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ ల కొరకు ఎంతో కష్టపడ్డారని, ఎన్నో చట్టాలను కూడా తీసుకొచ్చారన్నారు.. కార్మికుల కొరకు బోనస్ తీసుకొచ్చారని, నిరుపేద ప్రజలకు ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను పంచారని ఎమ్మెల్యే కొనియాడారు..ఇరిగేషన్ కి సంబంధించి జిల్లాలో గాజులదిన్నె ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారని, అందుకే ఆ ప్రాజెక్టుకు దామోదరం సంజీవయ్య ప్రాజెక్టు గా పేరు పెట్టారన్నారు. ఆ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాలకు సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉందన్నారు.. వృద్ధాప్య పెన్షన్ వ్యవస్థను కూడా తీసుకొని వచ్చారన్నారు... అటువంటి మహానీయుడి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం కీ.శే.దామోదరం సంజీవయ్య గారి అన్న కొడుకు దామోదరం రామకృష్ణ కి సన్మానం చేశారు... అదే విధంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు.. అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి సమర్పించి, అనంతరం కలెక్టరేట్ నుండి సి - క్యాంప్ మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు.కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దూరదర్శన్ డైరెక్టర్ రంగస్వామి, వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మరియు సాంఘిక సంక్షేమశాఖ జెడి తులసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది కీలక సమయం...
# సద్వినియోగం చేసుకోండి

**పరీక్షలను ధైర్యం ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించండి**

**మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** మార్చి 17న పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని ఇప్పుడున్న సమయం చాలా కీలకమైనదని, సందేహాలను నివృత్తి



చేసుకుంటూ సమయాన్ని సద్విని యోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. పెనుగంచిప్రోలు కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. కొన్ని ప్రశ్నలు అడిగి వారి సన్నద్ధత స్థాయిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షలు చాలా కీలకమైనవని.. ఈ అడుగు విజయవంతంగా దాటితే ఉన్నత చదువు దిశగా మంచి అడుగు పడినట్లేనని పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకొని, ఎలాంటి సంకోచం లేకుండా సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఇష్టపడి చదివినప్పుడే చదివింది బాగా ఒంటబడుతుందని.. ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు.పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎందరో తమ మేధస్సుతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని బాగా చదువుకోవాలని సూచించారు.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# గ్రామంలో పర్యటించిన లీగల్ వాలంటీర్లు


**పామిడి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్** హైకోర్టు లాయర్ ఆదేశాల మేరకు పామిడి మండలం కొండాపురం గ్రామం మరియు పెద్దవడుగూరు మండలం లొ ఈగల్ వాలంటీర్లు పర్యటించి ఆ గ్రామాలలో అంగవైకల్యం వారు మతిస్థిమితం



లేనివారు గ్రామాలలో ఎంత మంది ఉన్నారు తెలుసుకోవడానికి గడపగడప తిరుగుతి వారి కుటుంబ సభ్యులతో కలిసి వారికి ఏవైనా విచారణ చేశారు. మండలంలో పోయే రోజుల్లో ప్రతి గ్రామంలో తిరిగి లిస్టు తయారుచేసి పంపుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, ఏఎన్ఎం అరుణకుమారి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా దాడికి ప్రాణాలు అర్పించిన జవాన్లకు నివాళులు

**హలహర్వి ఫిబ్రవరి 14 సూర్య న్యూస్ :** మన దేశ అభివృద్ధి కోసం విద్యార్థుల లక్షణం నుంచి నేర్చుకోవాలని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉపాధ్యాయులు కే.అయ్యన గౌడ్ అన్నారు.శుక్రవారం హలహర్వి మండలం నిట్రావట్టి గ్రామంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉపాధ్యాయులు కే అయ్యన గౌడ్ అధ్వర్యంలో ఆర్మీ జవాన్ల చిత్రపటానికి నివాళి అర్పించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ





ప్రతి ఒక్కరికి ఎప్పుడు ఫిబ్రవరి 14 గుర్తుండాలన్నారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన 'పుల్వామ ఉగ్రదాడి కి ఆరేళ్లు గడిచాయి.2019, ఫిబ్రవరి 14న పేలుడు పదార్థాలతో నిండిన కారు, సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న బస్సుని ఢీకొట్టింది.ఈ దాడిలో 40 మంది సైనికులు అమరులయ్యారు.జైషే మహ్మద్ ఉగ్రసంస్థ ఈ దాడికి పాల్పడింది అని తెలిపారు.ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని దేశం పట్ల దేశానికి సేవ చేసే ఆలోచన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కేర్ టేకర్ భంగి రమేష్ ,సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద భీం పల్లి-2 అర్ అండ్ అర్ కాలనీలో.. దివ్యాంగులను
# ఇంటింటా సర్వే చేస్తున్న పారా లీగల్ వాలంటీర్స్

**రంపచోడవరం ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** 0 నుండి 18 సం,,రాలు లోపు ఉన్న దివ్యాంగులకు పెన్షన్ రాకపోతే టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించండి.ఈ సందర్భంగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్స్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం, దేవీ పట్నంమండలం, మంటూరు గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్ద భీం పల్లి-2 అర్ అండ్ అర్ కాలనీ మడి పల్లి గ్రామంలో ఈ రోజు దివ్యాంగులు గుర్తించే కార్యక్రమం ద్వారా ఇంటి ఇంటికి వెళ్ళి దివ్యాంగులైన రాచ రాజ శేఖర్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి,ముర్ల వెంకట రమణ రెడ్డి తండ్రి అబ్బాయి రెడ్డి,ముర్ల ప్రేమ కుమారి తండ్రి వెంకట గిరి రెడ్డి,తోకల కృష్ణ రాజు తండ్రి వెంకట గిరి అనువారిని వారి కుటుంబ సభ్యులను కలసి దివ్యాంగుల పెన్షన్ వస్తుందో లేదో అడిగి





తెలుసుకున్నమన్నారు.0 నుండి 18 సం,,రాలు లోపు ఉన్న దివ్యాంగులకు ఎవరికైనా పెన్షన్ రాని ఎడల మండల న్యాయ సేవా అధికార సంస్థ రంపచోడవరం ల్యాండ్ నెంబర్:08864 243 248 కు లేదా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూ ఢిల్లీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు పూర్తి వివరాలకు కోసం సంప్రదించం గలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ కారం రామన్న దొర, ఎం.ఎల్.హెచ్.పి పి.చద్ర కళ,జి.ఎస్.ఏ. ఎన్.ఎం. కె.రామ తులసి,అంగన్వాడి కార్యకర్త వి.రామ తులసి,ఆయా కె. మంగ,ఆశ వర్కర్ కె.వీరాయమ్మ తదితరులు పాల్గొన్నారు.